# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
ఆదివారం 06, అక్టోబర్ 2024 16 పేజీలు





9వ పేజీలో...

## సహకార సంఘాన్ని బలోపేతం చేయండి

న్యాయశాఖ ఉద్యోగులకు జిల్లా జడ్జి సూచన





## మావోయిస్టుల కంచుకోటకు..

# బీటలు

### అబూజ్‌మడ్ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మృతి

- మృతుల్లో ఇద్దరు అగ్రనేతలు నీతి అలియాస్ ఉర్మిళ, కమలేష్‌లు
- మృతుల్లో 13 మంది మహిళలు
- ఇప్పటి వరకు 16 మందిని గుర్తించిన పోలీసులు
- వారిపై రూ.కోటి 30లక్షల రివార్డు
- వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ నారాయణపూర్, దంతెవాడ ఎస్పీలు ప్రభాత్‌కుమార్, గౌరవ్‌రాయ్

చర్ల, ప్రభాతవార్త : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని అబూజ్‌మడ్ అడవి ప్రాంతంలో ఓర్చా, బర్సూర్ పోలీసు పరిధిలోని గోవెల్‌నెందూర్, తులతులి అటవీ ప్రాంతంలో మావోయిస్టు దక్షిణ బస్తర్ సబ్ జోనల్ కమిటీ సభ్యుడు కమలేష్, ఈస్ట్ బస్తర్ కమిటీ సభ్యురాలు నీతి ఉర్మిళ నేతృత్వంలో ఇంద్రావతి ఏరియా పీఎల్‌జీఏ 6వ బెటాలియన్ మావోయిస్టు సభ్యులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారన్న ఇంటెలిజెన్సీ సమాచారంతో నారాయణపూర్, దంతెవాడ జిల్లాలకు చెందిన డీఆర్జీ, ఎస్టీఎఫ్ బలగాలు సంయుక్తంగా మావోయిస్టులే లక్ష్యంగా కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో శుక్రవారం మధ్యాహ్నం భద్రతా బలగాలకు మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు.

2వ పేజీలో...



## అట్టహాసంగా జీవీ మాల్ ప్రారంభం

- షాపింగ్‌మాల్‌ను ప్రారంభించిన ప్రముఖ సినీ నటి కీర్తి సురేష్
- వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల
- ఖమ్మంలోనే అన్ని రకాల బ్రాండ్ వస్త్రాలు
- పదివేల మందికి ఉపాధి జి.వి.మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు

ఖమ్మం,అక్టోబర్ 5, ప్రభాతవార్త: ఖమ్మంనగరంలోని అతిపెద్ద షాపింగ్ మాల్ అయిన జి.వి.మాల్‌ను ప్రముఖ సినీ నటి కీర్తిసురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సినీ నటి కీర్తి సురేష్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వచ్చిన ప్రేక్షకులతో ఫొటోస్ దిగుతూ సందడి చేశారు.

16వ పేజీలో...



## రైతులు ఆయిల్ ఫాం.. పంట వేయాలి

- రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు
- రైతు సంక్షేమ పథకాలను క్రమక్రమంగా అమలు చేస్తున్నాం
- సంక్రాంతి నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలి
- అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

8 లో..

## ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

అదనపు కలెక్టర్ డి.మధు సూదన్ నాయక్



8 లో..

## ఘనంగా నానబియ్యం బతుకమ్మ వేడుకలు

వివరాలు 16 లో..



# మావోల కంచుకోటకు బీటలు

**(మొదటి పేజీ తరువాయి..)**

మృతిచెందిన వారిలో 13 మంది మహిళలు, 18 మంది పురుషులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్, నారాయణపూర్, దంతెవాడ జిల్లా ఎస్పీలు ప్రభాత్‌కుమార్, గౌరవ్‌రాయ్ శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నెందూర్, తులతులి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయని, ఈ క్రమంలో మావోయిస్టులు తారస పడడంతో ఇరువురి మధ్య కాల్పులు చోటుచేసుకున్నాయని అన్నారు. ఈ కాల్పుల్లో 31 మంది మృతిచెందగా 18 మంది పురుషులు 13 మంది మహిళలు ఉన్నారని ఇందులో డీకేఎస్‌జెడ్‌సీ సభ్యురాలు నీతి అలియాస్ ఉర్మిళ ఉందని, ఈమె తలపై రూ.8లక్షల రివార్డు ఉందని అన్నారు. మరో అగ్రనాయకుడు దక్షిణ బస్తర్ సబ్ జోనల్ కమిటీ సభ్యుడు కమలేష్‌గా గుర్తించారు. ఈ ఎన్‌కౌంటర్ అనంతరం ఆ ప్రాంతంలో భారీ ఎత్తున ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఎల్ఎన్‌జీ రైఫిల్, ఏకే 47 రైఫిల్స్ 4, ఎస్ఎల్ఆర్ రైఫిల్స్ 6, ఇన్‌సాస్ రైఫిల్స్ 6, 303 రైఫిల్స్ 2, ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు గుర్తించిన మావోయిస్టు మృతదేహాల వివరాలు .. తాలసీ (డీకే ఎస్‌జెడ్‌సీ సభ్యుడు), సురేష్ సలామ్ (డీవీసీఎం సభ్యుడు), మడకం మీనా (డీవీసీఎం సభ్యులు), పీఎల్‌జీఏ 6వ బెటాలియన్ కంపెనీకు చెందిన అర్జున్, అందమైన, బుద్రాం, సుక్కు, స్లవర్స్, బసంతి, కొర్నీ, జమ్లాలు ఉండగా, ఏరియా కమిటీ సభ్యులు సోహాన్, రాందర్, సక్లో అలియాస్ విజయ్, జమాలి ఉన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన 16మందిపై రూ.1.3కోట్ల రివార్డు ఉందని, మరో 15 మంది మావోయిస్టుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు. తూర్పు డివిజన్‌లోని దట్టమైన అటవీ ప్రాంతంలో కష్టమైన భౌగోళిక పరిస్థితులను ఎదుర్కొంటూ భద్రతా బలగాలు మావోయిస్టులపై పట్టు సాధించాయని ఆయన పేర్కొన్నారు. గడిచిన 9 నెలల కాలంలో తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిస్సా, మధ్యప్రదేశ్ క్యాడర్‌కు చెందిన పలువురు మావోయిస్టులు మృతిచెందగా, వరుసగా జరిగిన ఎన్‌కౌంటర్‌లలో 158 మంది మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, 706 మందిని అరెస్టు చేశామని, మరో 733 మంది నక్సలైట్లు లొంగిపోయారని ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. అందులో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకు చెందిన జోగన్న, రంధర్, రూపేష్, స్టేట్ కమిటీకు చెందిన కమాండర్ సాగర్, డివిజన్ కమిటీకు చెందిన శంకర్‌రావు, జగదీష్ ఉన్నారని, వీరు తెలంగాణ ప్రాంతానికి చెందిన వారిగా, మహరాష్ట్రకు చెందిన ఏసీఎం సభ్యురాలు సంగీత అలియాస్ సన్నీ, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన ఏసీఎం సభ్యురాలు లక్ష్మి, వరంగల్ జిల్లాకు చెందిన ఏరియా కమిటీ సభ్యురాలు రజిత ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అనంతరం నారాయణపూర్ ఎస్పీ ప్రభాత్‌కుమార్ మాట్లాడుతూ ... జిల్లాలో ఈ ఏడాది మావోయిస్టులపై చేపట్టిన యాంటీ ఆపరేషన్‌లో ఇప్పటి వరకు 44 మంది మృతిచెందగా 29 మందిని అరెస్టు చేశామని, మరో 47 మంది మావోయిస్టులు లొంగిపోయారని అన్నారు. ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న మావోయిస్టుల కోసం కూంబింగ్ కొనసాగుతుందని ఆయన తెలిపారు.

# తోట మైదానంలో రావణాసుర వధకు ఏర్పాట్లు



**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**

వరంగల్ నగరంలోని 22వ డివిజన్ కొత్తవాడ తోటమైదానంలో శ్రీభద్రకాళజ సద్దుల బతుకమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో రావణాసురుని వధ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం రావణాసుర ప్రతిమల స్థలం వద్ద స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఉత్సమ సమితి ఆధ్వర్యంలో ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అందరం కలిసి కట్టుగా కృషి చేస్తున్నామని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సీనియర్ నాయకులు సిరబోయిన రాజు, ఉపాధ్యక్షులు నీలం రాజ్‌కిశోర్, ప్రధాన కార్యదర్శి కొక్కుల సతీష్, చిప్ప వెంకటేశ్వర్లు, గుల్లపెల్లి అరుణ్, బొల్లు సతీష్, నంబి మురళీ, పాపరాల రాము, సిరబోయిన శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నరగంలో పరిశ్రమల అభివృద్ధికి చర్యలు

**కుడా వైస్ చైర్మన్ డా.అశ్విని తానాజీ వాకడే**

**క్షేత్రస్థాయిలో అనుమతుల మంజూరుకు పరిశీలన**

**పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 05, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ నగరంలో పరిశ్రమల అభివృద్ధికి కుడా (కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ) చర్యలు చేపట్టనున్నట్టు కుడా వైస్ చైర్మన్, బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తెలిపారు. శనివారం కుడా పరిధిలోని కొత్తపేట ప్రాంతంలో ఇండస్ట్రియల్ జోన్‌లో డెవపల్‌మెంట్ కోసం అనుమతుల జారీ కోసం వైస్‌చైర్మన్ క్షేత్రస్థాయిలో పర్యటించి అందుకు గల అవకాశాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ అజిత్ రెడ్డి, ఏపిఓ రామారావు, జెపిఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# కొనసాగుతున్న ఏకలవ్య స్థల వివాదం

**శిలాఫలకం, రేకుల పందిరి కూల్చివేత**

**మాభూమి మాకు అప్పగించాలంటున్న భాధితులు**

**గూడూరు, అక్టోబర్ 5, ప్రభాతవార్త**

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఏకలవ్య పాఠశాల భవన సముదాయ నిర్మాణం కొరకు కేటాయించిన స్థలానికి సంబంధించి ఏర్పడిన వివాదం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఆ భూమి తమ ఆధీనంలో గత అనేక సంవత్సరాలుగా ఉందని, దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా తమకు న్యాయం చేయాలని గిరిజన కుటుంబాల వారు కోర్టును ఆశ్రయించారు. అయితే గత సంవత్సరమే రెవెన్యూ అధికారులు 298/1 సర్వే నంబర్‌లో ఉన్న ఈ భూమిని ఏకలవ్య భవన సముదాయం కొరకు నిర్మాణ భాధ్యత చేపట్టిన కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించగా అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన కూడా చేసారు. ఆ సమయంలో కూడా బాధితులు ప్రజాప్రతినిధులు, అధికారులతో వాగ్వివాదానికి దిగి ఆందోళన వ్యక్తం చేసారు. అధికారుల ఆదేశాల మేరకు పోలీసు బందోబస్తు మధ్య ఆరు మాసాల క్రితం కన్‌స్ట్రక్షన్ కంపెనీ ప్రాథమిక పనులను ప్రారంభించింది. దీంతో బాధితులు మళ్లీ కోర్టును ఆశ్రయించడంతో కోర్టు ఆదేశాల మేరకు తదుపరి చర్యలకు అధికారులు ఉపక్రమించగా కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు తమ పనులను నిలిపివేసారు. కాగా తమ భూముల నుండి కన్‌స్ట్రక్షన్ కంపెనీ వారు ఖాళీ చేసి వెళ్లిపోవాలని డిమాండ్ చేస్తూ వస్తున్న బాధితులు శనివారం ఆ స్థలంలోని శంకుస్థాపన శిలాఫలకాన్ని కూల్చివేసే ప్రయత్నం చేసారు. దాని సమీపంలోనే ఉన్న ఓ రేకుల పందిరిని పడేసారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులను అడ్డుకొని కౌన్సిలింగ్ ఇచ్చి వారికి నచ్చుజెప్పే ప్రయత్నం చేసారు.



# ప్రియదర్శినిలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**

ప్రియదర్శిని డిగ్రీ అండ్ పిజి కళాశాల విద్యార్థులు అద్యాపక సిబ్బంది బతుకమ్మ సంబరాలు శనివారం వైభవంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్‌బాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తున్న విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వంకాయలపాటి రామారావు, ఎకడమిక్ డైరెక్టర్ మామిడాల శివకుమార్, ఫిజకల్ డైరెక్టర్ విల్సన్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ భవన్‌లో మిన్నంటిన బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**





నగరంలో బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆదేశాలతో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో శనివారం ఘనంగా 4వరోజు బతుకమ్మ వేడుకల సంబరాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సోదరీమణులు నానబియ్యం బతుకమ్మ వేడుకల్లో పాల్గొని బతుకమ్మను పూజించి ఆడబిడ్డల సాంప్రదాయాలతో ఆడిపాడారు.

# ఉపాధిహామి పనుల్లో చేతివాటం

**చిన్నగూడూరు, అక్టోబర్5, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో ఇటీవల జరిగిన ఉపాధిహామి పనుల్లో గందరగోళం నెలకొంది. ఒకరి పేరుకు బదులుగా మరోక పేరుతో డబ్బులు మాయం చేశారు. గత వారం రోజులుగా సోషల్ ఆడిట్ బృందాలు గ్రామాల్లో సర్వే నిర్వహించారు. శనివారం మండలకేంద్రంలో డిఆర్‌డివో శాంతకుమారి ఆధ్వర్యంలో జరిగిన మండలస్థాయి ఆడిట్‌లో అవినీతి బయటపడింది. జాబ్‌కార్డులు ఇవ్వాలంటే ఎఫ్‌ఎ, టిఎలకు డబ్బులు చెల్లించాల్సి వస్తుందని ఉపాది కూలీలు ఆరోపించారు. అదేవిధంగా పనికి రాని వారి పేర్లను కూడా నమోదు చేసి వారికి డబ్బులు చెల్లిస్తున్నారని అధికారికి తెలిపారు. గ్రామాల్లో నర్సరీల పేరు చెబుతూ లేనివారి పేర్లను నమోదుచేసి లక్షల్లో నగదును మాయం చేశారు. మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో సోషల్ ఆడిట్ సభ్యులు రాత్రి సమయంలో దొంగసందకాలు పెట్టించడంతో మాజీ సర్పంచ్ మంజుల సభ్యులను నిలదీయగా సమావేశంలో కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. కాగా మండలంలోని విస్సంపల్లిలో 1,64,266, ఉగ్గంపల్లిలో 51,956, జయ్యారంలో 1,55,621, గుండంరాజుపల్లిలో 106579, పగిడిపల్లిలో 2,1771, మన్నెగూడెం 20846, మేగ్యతండా 4వేలు, మంగోలిగూడెం 50166, తుమ్మల చెరువు తండా 35,599, చిన్నగూడూరులో 65671 రూపాయలు అవినీతి జరిగిందని సంబందిత ఎఫ్‌ఏలు, కార్యదర్శులు, టిఎలను బాధ్యులుగా చేస్తూ ఏపిడి రికవరికి ఆదేశించినట్లు తెలిపారు.

# గిరిజన అధ్యక్షుడికి ఉన్నతాధికారి బెదిరింపులు

## - తనకు అనుకూలంగా వార్త రాయించాలంటూ ఒత్తిడి

*చంద్రుగొండ, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:* మండలంలోని వెంగళరాయ ప్రాజెక్టు అలుగు గండి మరమ్మతులు గాను మట్టి బస్తాల కట్ట కోసం ఆరు లక్షల నిదులు మట్టిపాలు శీర్షికపై ఇరిగేషన్‌లో ఓ అదికారి గిరిజన అధ్యక్షుడిపై ఫోన్ చేసి నా మీద వార్త రాయిస్తావా అంటూ బెదిరించినట్లు సమాచారం. అంతటితో ఆగకుండా తనకు అనుకూలంగా మరో వార్తను రాయించాలని ఒత్తిడి చేసినట్లు తెలుస్తోంది. ఆ అదికారి మండలంలో పలువురు రైతులు పలు రాజకీయ నాయకులు బహిరంగ విమర్శలు గుప్పిస్తున్నారు. మరమ్మతులు చేసేందుకు మంజూరు చేసిన ఆరు లక్షల్లో ముందుగానే ఓ లక్ష ఆ అదికారి మింగినట్లు గుసగుసలు వినబడుతున్నాయి. అందుకేనేమో ఆ అధికారి ఆ చోట కాంట్రాక్టర్‌కు అండగా ఉండి వందల్లో మట్టి బస్తాలు కట్టతో నింపి వేలల్లో మట్టి బస్తాలు వేసినట్లు రికారుర్డల్లో నమోదు చేసినట్లు సమాచారం. ఇతగాడి నిర్లక్ష్యం వల్ల వెంగళరాయ ప్రాజెక్టు కాకుండా ములకలపల్లి పెదవాగు ప్రాజెక్టు సైతం కట్ట తెగి ఊళ్లో ప్రజలతో పాటు రైతులు తీవ్రంగా నష్టపోయారంటూ మండల ప్రజలు చర్చించుకుంటు న్నారు. అదే ధోరణిలో వెంగళరావు ప్రాజెక్టు విషయంలోనూ ఆ అదికారి పూర్తిగా నిర్లక్ష్యం వల్లనే ఇంత పెద్ద గండిపడి ప్రాజెక్టులో నీళ్ల నిల్వ లేకపోవడంతో ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత డీఈకి ఫోన్ చేయగా స్పందించకపోవడం గమనార్హం.





### - అదికారులు మామూలు మత్తులో మునిగిపోతున్నారు : బొర్ర కేశవరావు, సీపీఐ మండల కార్యదర్శి



మండలంలోని వెంగళరావు ప్రాజెక్టు అలుగు గండి విషయంలో డీఈ పూర్తిగా నిర్లక్ష్యం వహించడం వల్లనే ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇదే శాఖలో కొందరు అదికారులు మామూళ్ల మత్తులో మునిగిపోతునర్నారు. ప్రాజెక్టు పనులపై వారిని సంప్రదించగా కాంట్రాక్టర్‌కు అనుకూలంగా సమాధానాలు ఇస్తూ కాలం వెళ్లదీస్తునానరు. ఇలాంటి అధికారుల వల్లనే పెద్దవాగు ప్రాజెకునడుట కట్టగండి పడి ఊర్లు, ఊర్లో ప్రజలతో పాటు అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. గత నెలలో కురిసిన బారీ వర్షాలకు వెంగళరావు ప్రాజెక్టులో నీరు నిల్వ ఉండేందుకు గండి మరమ్మతులుగాను ప్రభుత్వం రూ.6 లక్షల నిదులు మంజూరు చేసింది. లక్ష రూపాయల్లోపు పనులు చేయించి మిగిలిన డబ్బులు స్వాహా చేసేశారు. అన్ని పనులు పూర్తి చేసిన తర్వాతనే బిల్లులు చెల్లించాలి.

### - అధికారుల నిర్లక్ష్యంతో లక్షల రూపాయలు గంగపాలు : ఆయకట్టు రైతు అప్పాజీ



ప్రాజెక్టు అలుగు మరమ్మతులకు గాను గత నాలుగు సంవత్సరాల నరుంచి లక్షల రూపాయలతో మరమ్మతులు చేస్తున్న రైతులకు ఎలాంటి లాబం లేదని ఆ నిదులు వల్ల కాంటాక్టర్‌కు సంబందిత శాఖ అధికారులకు జేబులు నింపడం తప్ప మాకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇసుక బస్తాలతో చేయాల్సి న పనులనుఅక్కడే తవ్విన మట్టి బస్తాలు వేయడం వల్ల నీటిలో కరిగిపోయి కొట్టుకుపోవడం అదే పనులకు మరోసారి లక్షలు వెచ్చించి మరలా పనులు చేయడం వల్ల ప్రభుత్వ నిదులు దుర్వినియోగం తప్ప మరీ ఏమీ లేదు. ఆయకట్టు రైతులు కొందరు ఇంజక్షన్లతో తమ పంటలను కాపాడుతుంటే ఇక ఆయకట్టు చివర ఉన్న రైతుల పరిస్తితి దయనీయంగా ఉందన్నారు.

# బహుళార్ధక ప్రయోజనం ... కుటుంబ డిజిటల్ కార్డు

## ఇంటింట సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ప్రవేశపెట్టిన డిజిటల్ కుటుంబ కార్డు పథకం స త్తుపల్లి నియోజకవర్గంలో వాచ్యా నాయక్ తండా, సత్తుపల్లి పట్టణంలో 22వ వార్డును ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయడంతో పై రెండు ప్రాంతాల్లో కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మండల టీమ్ ఇంటింటి సర్వే కొనసాగిస్తున్నారు. ఒకే రాష్ట్రం, ఒకే కార్డు కింద ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలన్నీ ఆ కార్డు ద్వారా లబ్ది పొందే విధంగా నూతనంగా ప్రవేశ పెట్టే కటుంబ డిజిటల్ కార్డు సర్వే వల్ల భవిష్యత్‌లో ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్; రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్‌లు అన్నారు. సత్తుపల్లి పట్టణంలోని నేతాజీ రోడ్డు (22)వ వార్డులోని శనివారం మున్సిపల్ కమిషనర్ ఎం.రవి బాబు, ఎంపిడివో సిహెచ్. నాగేశ్వరరావు, మండల టీమ్‌లు ఇంటింట సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే ప్రదేశాన్ని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దంపతులు హాజరై ఇంటింట అధికారులు చేసే సర్వే విధానాలను పరిశీలించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఇంట్లో ఎన్ని కుటుంబాలు ఉంటున్నాయి, ఎంత మంది చదువుకుంటున్నారు, పెళ్లై వెళ్లిన వారు ఎంత మంది, ఉన్న వారు ఎంత మంది, తదితర వివరాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి



ఆధార్ కార్డుల ద్వారా సమగ్రంగా వివరాలు సేకరిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ ఎం. రవి బాబు ఎమ్మెల్యేకు వివరించారు. కుటుంబ డిజిటల్ కార్డుకు ఇంటింట సర్వేకు వస్తున్న మండల టీమ్ అధికారులకు ఆయా వార్డులలో ఉన్నటువంటి ప్రజలు ఇళ్ల వద్దనే ఉండి అడిగిన వివరాలు అందించి వారికి సహకరించాలని ఎ మ్మెల్యే డా. మట్టా రాఘమయి దయాంనద్ వార్డులలోని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట క ల్లూరు ఆర్డీవో రాజేందర్ గౌడ్, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, ఎండివో సీహెచ్ నాగేశ్వరరావు తదితర అధికారులు ఉన్నారు.

***అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే :*** సత్తుపల్లి మున్సిపాలిటీలోని 22వ వార్డు కుటుంబ డిజిటల్ కార్డు ఫైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక కాగా, శనివారం ఇంటింట సర్వేలో భాగంగా నేతాజీ రోడ్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.



మట్టా దయానంద్‌లు పరిశీలించారు. కిష్టారం సెక్టార్ పరిధిలోని నేతాజీ రోడ్డులో ఉన్న ఈ అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా. రాఘమయి కేంద్రంలోని పిల్లలను తినుంబండారాల విషయం అడిగి తెలుసుకున్నారు. కోడి గుడ్లు ఇస్తున్నారా, ఏం చదువుతున్నారా ఏం చదువుతున్నారు అని వివరాలు అడుడగా బదులుగా చిన్నారులు గుడ్డు,అన్నం పెడుతున్నారని సమాధానం చెప్పారు. మధ్యాహ్న భోజనం అనంతరం పిల్లలు విశ్రాంతి తరువాత కురుకురేలు ఇస్తున్నామని, 15 మంది పిల్లలు, తల్లులు సెంటర్‌కు వస్తున్నారని అంగన్‌వాడీ టీచర్ పి. ఉష ఎమ్మెల్యేకు వివరించారు. ఆమె వెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎన్. కనకదుర్గ ఇతరశాఖల అధికారులు ఉన్నారు.

## నిరుపేదలకు లయన్స్ క్లబ్‌అల్పాహారం

*గోదావరిఖని, ప్రభాతవార్త.* రామగుండం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ జి.వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లికార్జున్ అధ్యఓతన గోదావరిఖనిలో నిరుపేదలకు ఉచిత అల్పాహారం, కేక్ కట్ చేసి స్వీట్లు పచారు. అనంతరం ఉచిత దయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలో జోనల్ చైర్మన్ కె.రాజేందర్, మీల్స్ ఆన్ వీల్స్ కో ఆర్డినేటర్ బంక రామస్వామి, సీనియర్ సభ్యులు గుండ వీరేశం, పోకల ఆంజనేయులు తదితరులున్నారు

# నేరాలు-దారుణాలు

## ఆక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత



*టేకులపల్లి,ప్రభాతవార్త, ఆక్టోబర్ 05:* టేకలపల్లి మండలంలో పశువులను ఆక్రమంగా తరలిస్తున్న బొలేరోను శనివారం టేకులపల్లి పోలిసులు పట్టుకున్నారు.టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ తెలిపిన వివరాల ప్రకారం...టేకులపల్లి మండల కేంద్రంలో బొలేరోలో ఆక్రమంగా 8ఆవు పెయ్యలను శనివారం మధ్యాహ్నం పట్టున్నామని తెలిపారు. టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామానికి చెందిన నరేష్, శ్యామ్, పాల్వంచకు చెందిన ఖాసీం, ఇల్లందుకు చెందిన మోబిన్ పై కేసు నమోదైనట్లు ఎస్ఐ తెలిపారు.పట్లుకున్న ఆవులను పాల్వంచ గోశాలకు పంపినట్లు ఎస్ఐ తెలిపారు.

## దసరా పండుగకు ఊరు వెళ్తె చెప్పండి

*టేకులపల్లి,ప్రభాతవార్త, ఆక్టోబర్ 05:* దొంగతనాలు, నేరలు జరగకుండా ఉండలంటే టేకులపల్లి మండలంలోని గ్రామాల్లోని ప్రజలు దసరా పండుగకు ఊరు వదిలి వెళ్తె పోలిస్‌స్టేషన్‌లో తెలపాలని టేకులపల్లి ఎస్ఐ పోగుల సురేష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఎస్ఐ సురేశ్ మాట్లాడుతూ... దసరా పండుగకు ఎవరైనా ఊరు వెళ్లినట్లయితే స్థానిక పోలిస్ స్టేషన్‌లో తెలపాలని అన్నారు. ఎటువంటి దొంగుతానలు, నేరాలు జరగకుండా మేము రాత్రుల పెట్రోలింగ్ నిర్వహిస్తున్నమని అన్నారు. సమస్యలు ఉన్నట్లయితే ఫోన్ నెంబర్లు 8712682076,8712682075,డయల్ లేదా 100కు సమాచారం ఇవ్వలని మండల ప్రజలను కోరారు.

## గ్రామీణ తాగునీటి వ్యవస్థ పటిష్టతకు కృషి

### - మిషన్ భగీరథ సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో అధికారులు



*మధిర అక్టోబర్ 05, ప్రభాతవార్త :* గ్రామాలలో తాగునీటి సరఫరాను అంతరాయం లేకుండా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు మిషన్ భగీరథ డిఇఇ వి.శ్రీనివాస్ అన్నారు. మిషన్ భగీరథ క్షేత్రస్థాయి సిబ్బందికి నాలుగు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణ అవగాహన కార్యక్రమాలను శనివారం స్థానిక మార్కెట్ యార్డ్ రైతు వేదికలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రారంభించారు. మధిర 27 గ్రామ పంచాయతీలు , ఎర్రుపాలెం 31 గ్రామపంచాయతీల గ్రామ మంచినీటి సహాయకులకు (యమ్‌పిడబ్ల్యూయస్) సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని డిఈఈ తెలిపారు. ఈ శిక్షణలో పైప్ లైనుల మరమ్మత్తులు ఎలా చేయాలి, చేతిపంపు రిపేర్ ఎలా చేయాలి, గ్రామ పంచాయతీ మంచినీటి బోర్ మోటర్లు పై శిక్షణ, మంచినీటి ల్యాబ్ పరీక్షలపై అవగాహనలు అనుభవజ్ఞులైన ట్రైనర్స్ ద్వారా ప్రాక్టికల్‌గా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన మిషన్ భగీరథ డిఇఇ వై.శ్రీనివాస్, ఎఇఇ మురళీధర్, క్యుసీ ఎఈ రామలింగేశ్వరరావు, కన్సల్టెంట్ రమ పాల్గొన్నారు.




## వరికి రూ.500ల బోనస్ చెల్లించాలి

### -సీపీయం పార్టీ డిమాండ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



లావు వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.500లు బోనస్ చెల్లించాలని సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ డిమాండ్ చేశారు. సీపీయం పార్టీ ములకపాడు శాఖ మహాసభ యలమంచి సీతారామయ్య భవన్‌లో పూనెం రాజులు అధ్యక్షతన శనివారం జరిగింది. శాఖ మహాసభ సందర్భంగా పూనెం రాజులు పతాకావిష్కరణ చేశారు. అనంతరం జరిగిన శాఖ మహాసభలో వంశీకృష్ణ పాల్గొని మాట్లాడుతూ ... రైతులు పండించిన లావు వడ్లకు ప్రభుత్వం బోనస్ చెల్లించాలని, సన్నవడ్లకే బోనస్ ఇస్తామని అనడం ఎన్నికల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం కప్పినట్లు అవుతుందని ఆయన దుయ్యబట్టారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చాలా స్పష్టంగా మ్యానిఫెస్టోలో రైతులు పండించే ప్రతి క్వింటా ధాన్యానికి రూ.500లు బోనస్ చెల్లిస్తామని రైతులకు హామీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల వల్ల దొడ్డు వరి సాగు చేసే రైతులు నష్టపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా సాయం వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీయం పార్టీకు మండలంలో పూర్వవైభవం తీసుకువచ్చేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మర్మం చంద్రయ్య, కల్లూరి దేవి, తాళ్ళూరి ఆదినారాయణ, కల్లూరి లక్ష్మయ్య, కొండపల్లి కృష్ణ, నల్లూరి వీరాజు, కిషోర్, కల్లూరి రాజేష్, పొడియం బాలరాజు, సోడె వెంకటరమణ, బానోత్ హరీష్, బీ.కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం అచ్యుతాపురం గ్రామానికి చెందిన పొడిమి వెంకటేశ్వరరావు (50) అనారోగ్యంతో శనివారం మృతిచెందగా మృతదేహాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అచ్యుతాపురం గ్రామంలో సందర్శించి మృతదేహాన్ని పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులకు సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చిన్నబండిరేవు గ్రామానికి చెందిన కుంజా జయవర్ధిని అనే యువకుడి దశదినకర్మలో పాల్గొన్నారు. జయవర్ధిని చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, మట్టా శివాజీ, భీమవరపు వెంకట్‌రెడ్డి, పూనెం వీరభద్రం, ఆదినారాయణ, పాల్గొన్నారు.



## నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి



తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## మొరంపల్లి బంజర పీహెచ్‌సీను తనిఖీ చేసిన డీహెచ్

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మొరంపల్లి బంజర్ పీహెచ్‌సీను ఆకస్మికంగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డా.బీ.రవీంద్రనాయక్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ పరిధిలో అందుతున్న వైద్యసేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఐపీ వార్డు, ఓపీ వార్డు, రక్త పరీక్షల గదిని, ఫార్మాసీ మందుల గదిని పరిశీలించారు. అత్యవసర మందులు నిల్వలలను పరిశీలించి, రోగులకు రక్త పరీక్ష వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాన్పు అయిన మహిళను రోగులతో వైద్య సేవల గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధులపై మలేరియా, డెంగ్యూ వ్యాధులపై సిబ్బంది అందరూ అవగాహణ కలిగి ఉండి ప్రజలకు చైతన్యం పరచాల్సిందిగా సూచించారు. జాతీయ వైద్య కార్యక్రమాలన్ని కూడా ప్రజలకు సేవలు అందించాల్సిందిగా కోరారు. సిబ్బంది వివరాలు ఖాళీల గురించి అడిగి, మెరుగైన వైద్య సేవలు గిరినజ నిరుపేదలకు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో ఎల్.భాస్కర్‌నాయక్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.బాలాజీ, జిల్లా టీబీ ఆఫీసర్ సాయికళ్యాణ్, జిల్లా మాస్ మీడియా అధికారి ఫియాజ్, పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.లక్ష్మి సాహితి, పాల్గొన్నారు.

## వైభవోపేతంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





దుమ్ము గూడెం మండలంలోని మారాయిగూడెం గ్రామంలో శనివారం కనకదుర్గదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేదపండితులు నూతన శర్మ, రాఘవశర్మ, వినోద్‌శర్మ, వేద మంత్రాలతో హోమ కార్యక్ర మాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేకమంది భక్తులు అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మొరంపల్లి బంజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికులకు మొరంపల్లి బంజర్ మాజీ ఉపసర్పంచ్, లక్ష్మీగణపతి ఫెర్టిలైజర్స్ యజమాని కైపు లక్ష్మీనారాయణరెడ్డి దంపతులు దసరా పండు సందర్భంగా చీరలు పంపిణీ చేశారు. దసరా పండుగ ప్రతి పేద కుటుంబంలో చిరునవ్వులతో ఆనందాల నడుమ జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ పలువురికి ఆదర్శంగా ఉంటారు. ఈ కార్యక్రమంలో అంజనాపురం మాజీ ఉపసర్పంచ్ ఆనంద్, పలు ఫెర్టిలైజర్స్ కంపెనీల డిస్ట్రిబ్యూటర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్‌లో వెలసిన మావోయిస్టు పోస్టర్‌లు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల పరిధిలోని అడ్డరోడ్డు సమీపంలోని సందెల రామాపురం వద్ద మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా పోస్టర్‌లు వెలిసాయి. 2024 సెప్టెంబర్ 21 నుంచి 20 అక్టోవర్ వరకు పార్టీ 20వ వార్షికోత్సవాలను విప్లవోత్సాహంతో, ధృఢ సంకల్పంతో జరుపుకోండి అంటూ పోస్టర్‌లో (సీపీఐ మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం, అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ ఏరిట పేర్కొని ఉంది.



**మరణించిన తమ బ్యాచ్ కానిస్టేబుల్ కుటుంబానికి అండగా...**

**- 2000 బ్యాచ్ కానిస్టేబుళ్ల దాతృత్వం**

**- ఎస్పీ చేతుల మీదుగా రూ.2 లక్షలు అందజేత**



*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

ఇటీవల మరణించిన 2000 బ్యాచ్‌కి చెందిన కానిస్టేబుల్ రమణారెడ్డి కుటుంబానికి తమ తోటి బ్యాచ్ కానిస్టేబుళ్లు రెండు లక్షల రూపాయలను చెక్కు రూపంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు. తమతోపాటు పోలీస్ శాఖలో భర్తీ అయిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటూ ఆర్థికంగా వారికికొంత సహాయాన్ని అందజేసిన 2000 బ్యాచ్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం మరణించిన కానిస్టేబుల్ రమణారెడ్డి ప్రస్తుత కుటుంబ పరిస్థితులను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు.

**డుగ్... డుగ్... అంటూ వచ్చే సౌండ్‌కు ఇక స్వస్తి...**

**- బుల్లెట్ బండికి సైలెన్సర్లను తొలగించిన పోలీసులు**

**- ట్రాఫిక్ ఎస్సైని అభినందిస్తున్న పలువురు**





*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో వాహన శబ్ద కాలుష్యానికి పోలీస్ శాఖ చెక్ పెట్టింది.. సైలెన్స్ ద్వారా పెద్ద శబ్దాలను చేస్తూ నడుపుతున్న వాహనాలను పట్టుకున్న ట్రాఫిక్ ఎస్సైని పలువురు అభినందిస్తున్నారు. విచిత్ర శబ్దాలన్నీ సైలెంట్ కావాల్సిందే... బైక్ రైడింగ్ చేస్తున్న యువతకు వార్నింగ్‌గా ఇది నిలవనుంది. ఒక వైపు ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తూ మరో వైపు ప్రజల సౌలభ్యం కోసం ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో వాహన శబ్ద కాలుష్యాన్ని నివారించేందుకు బైక్‌లపై వెళ్తూ యువత సైలెన్సుల ద్వారా పెద్ద పెద్ద శబ్దాలను చేస్తూ వాహనాలు నడుపుతున్నట్లు పలు వార్నింగ్ ఇస్తూ రోడ్లపై శబ్దాలను చేస్తూ వాహనాలు నడుపుతున్న పలు వాహనాలను పట్టుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... ప్రదానంగా యువత ద్విచక్రవాహనానికి వచ్చే కంపెనీ సైలెన్సర్లు వినియోగించకుండా యువత రైడింగ్ మోజులో సరికొత్త సైలెన్సులను అమర్చుకొని పెద్ద పెద్ద శబ్దాలను చేస్తూ ప్రజలకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నారని అన్నారు. ఇలాంటి పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ ప్రజలను అనేక ఇబ్బందులకు కలిగిస్తున్నారని అన్నారు. ఇలాంటి పెద్ద పెద్ద శబ్దాలు ద్వారా పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న పసిపిల్లలు, గర్భిణీలు, మహిళలు, వృద్ధులు అనేక ఇబ్బందులకు కలిగిస్తున్నారని గ్రహించి పలుమార్లు హెచ్చరించినా వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. దీంతో శనివారం ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు.

## - సైలెన్సర్లను తొలగించిన పోలీసులు

బుల్లెట్ బైక్‌లపై వెళ్తూ సుమారు వందమీటర్ల దూరంలో ఉన్న వారు సైతం హడలెత్తిపోయే సౌండ్ చేస్తూ అందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్న బైక్‌లను శనివారం ట్రాఫిక్ ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. రైల్వే స్టేషన్ ఆవరణలో వాటిని ఉంచి వాటికి ఉన్న సైలెన్సర్లను తొలగించారు. వెంటనే భారీ యంత్రం కింద ఉంచి వాటిని తొక్కించి నుజ్జునుజ్జు చేయించారు. ఇక నుంచి మరలా వాటిని వినియోగిస్తే ఇక ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## ఇద్దరు జడ్జీలకు పదోన్నతులు





*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు విజిలెన్స్ రిజిస్ట్రార్ ఉత్తర్వుల మేరకు గత మూడు సంవత్సరాలుగా కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న గొల్లపూడి భానుమతి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కొత్తగూడెం సెక్రటరీగా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా కొత్తగూడెంలో పనిచేస్తున్న ఇటీవల పదోన్నతి పొందిన బత్తుల రామారావుకు కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు అందాయి. ఇద్దరు జడ్జిలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, సాధిక్‌పాషా, నల్లమల ప్రతిభ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## మహ్మద్‌నగర్ గ్రామంలో రూ.1.85 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం



*చంద్రుగొండ, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

మండలంలోని తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్‌నగర్ గ్రామంలో గత నెల 26వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే వెనుకబడిన గ్రామాల అభివృద్ధి కోసం రచ్చబండ కార్యక్రమం స్వతహాగా నియోజకవర్గంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మహ్మద్‌నగర్ గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగింది. ఆ రోజు ఇచ్చిన మాట ప్రకారం రూ.1.85 కోట్ల



నిధులను గ్రామాభివృద్ధి కోసం కేటాయించి పూర్తి స్థాయిలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. అలాగే తాగునీటికి ఇబ్బంది లేకుండా మూడు బోర్లు మంజూరు చేసి ఆ పనులను కూడా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ... వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రచ్చబండ నిర్వహిస్తున్నాని ఈ కార్యక్రమం రాష్ట్రంలో మన నియోజకవర్గంలో మాత్రమే నిర్వహించడం శుభపరిణామం అని దీని ద్వారా ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని అధికారులు కూడా క్షేత్రస్థాయిలో ఉండి సమస్యలు స్వయంగా గమనించి పరిష్కరించేందుకు వీలవుతుందని అధికారులు కూడా తన లక్ష్యాలు నెరవేర్చేందుకు సహకరిస్తున్నారని అభినందించారు. అదే విధంగా అంగన్‌వాడీ నూతన భవనానికి, అంగన్‌వాడీ మరో భవనానికి భూమిపూజ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి నిధులు సమీకరించి ముందు రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాన్ని చేపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోజ్యా నాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, ఉప్పతల ఏడుకొండలు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

### 11వ గనిలో మూడు యంత్రాలను ప్రారంభం

**గోదావరిఖని, ప్రభాతవార్త.:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జీడికె 11వ గనిలో మూడు నూతన ఎల్‌హెచ్‌డి యంత్రాలను జీఎం డి.లలిత్ కుమార్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. గనిలో ప్రస్తుతం ఉన్న ఎల్‌హెచ్‌డిలు పాతవి కావడంతో వాటి ద్వారా తరచూ బ్రేక్ డౌన్‌లకు గురి కావడం, మూడు నూతన ఎల్‌హెచ్‌డిలను అలాట్ చేయడం జరిగిందని తెలిపారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## జీఎం కార్యాలయంలో వెంకటస్వామి జయంతి



*రుద్రంపూర్, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను నిర్వహించారు. ఏరియా జీఎం శాలెంరాజు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలు ఒకటిగా ఉన్నప్పుడు ఆయన ఎంపీగా, ఏపీలోని పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ప్రాధాన్యం వహించారని, భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుడు, పెద్దపల్లి ఎంపిగా పనిచేశారన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు ఆయన ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేరశారు. ఈ కార్యక్రమంలో స్టోటు జీఎం కోటిరెడ్డి, ఏఐటీయూసీ నుంచి గట్టయ్య, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్, ఏజీఎం రామకృష్ణ, డీజీఎం శివకేశవరావు, పీవీకే 5 ఇంక్లైన్ ఏజెంట్ రవీందర్, డీజీఎం యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జితో కలిసి మొక్కలు నాటిన విశ్వామిత్ర



*కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

గత రెండు సంవత్సరాలుగా జిల్లా కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న చిన్నారి మూడ్ విశ్వామిత్ర చౌహాన్‌తో కలిసి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆవకాడ, తైవాన్ మామిడి మొక్కలు నాటారు. చిన్నతనంలోనే మొక్కలు నాటడం అభినందనీయమని, ప్రస్తుత మారుతున్న కాలంలో చెట్లను పెంచే ఆవశ్యకత ఎంతైనా ఉందని, పరిశ్రమలు బాగా పెరుగుతున్నందున అందులో నుంచి వచ్చే పొగ, కాలుష్యం జరగకుండా ఓజోన్ పొర దెబ్బతినకుండా అందరూ మొక్కలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, న్యాయవాదులు అనుబ్రోలు రాంప్రసాదరావు, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీగా ఉన్న క్వార్టర్లను ఉద్యోగులకు ఇవ్వాలి

*రుద్రంపూర్, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థ ఏరియాలోని రుద్రంపూర్‌లో ఉన్న బీ క్లాస్, ఎసీస్, సీ క్వార్టర్లను సింగరేణి ఎన్‌సీడబ్ల్యూ ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూడాలని, ఇప్పటికే బీ క్లాస్, ఎసీ క్వార్టర్లలో డోర్లు, కిటికీలను చోరులు ఎత్తుకెళ్తున్నారు. ఆవులు, పందులు, పాములు, ఇతర జంతువులకు నిలయాలుగా మారుతున్నాయి. ఖాళీగా ఉన్న క్వార్టర్లను వెంటనే కార్మికులకు కేటాయించాలని ఐఎన్‌టీయూసీ తరఫున ఆయన జీఎంను కలిసి విన్నవించారు. జీఎం సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా క్వార్టర్లను ఉద్యోగులకు ఇచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.

## దసరా పండుగ వేళ జాగ్రత్తగా ఉండండి

### - జూలూరుపాడు ఎస్సై రాణా ప్రతాప్

*జూలూరుపాడు, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*



దసరా పండుగ సమయంలో ఇంట్లో దొంగతనాలు జరగకుండా కాపాడుకోవడంపై పోలీసులు జాగ్రత్తలు సూచించారు. దసరా సెలవులు సమయంలో ఊరికి వెళ్లే వారు ఈ సూచనలు పాటించాలంటూ ఎస్సై రాణా ప్రతాప్ హెచ్చరికలు జారీ చేశారు.

- విలువైన ఆభరణాలు, డబ్బులను బ్యాంకు లాకర్లలో బద్రపర్చండి లేదా రహస్య ప్రదేశాల్లో దాచుకోండి
- సెక్యూరిటీ అలారం లేదా మోషన్ సెన్సార్లను ఏర్పాటు చేయడం మంచిది
- సెంట్రల్ లాక్ సిస్టం ఉన్న తాలాలు ఉపయోగించండి
- ఊరికి వెళ్లే ముందు పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వండి
- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా 100కి డయల్ చేసి సమాచారం ఇవ్వండి
- వాహనాలను ఇంటి ఆవరణంలోనే బద్రంగా పార్కు చేయండి
- నమ్మకమైన వాచ్‌మెన్‌లను మాత్రమే నియమించుకోండి
- సీసీ కెమేరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పరిశీలించండి
- ఇంటి ముందు చెత్త, పేపర్లు జమ కాకుండా చూసుకోండి
- ఇంటిలో కర్టెన్లు, లైట్లు ఉపయోగించండి, పక్కవారికి గమనించమని చెప్పండి
- మీ ఇంటికి సీసీ కెమేరాలు అమర్చుకొని డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో ఉంచండి
- సామాన్య ప్రదేశాల్లో తాళాలు ఉంచకుండా రహస్య ప్రదేశాల్లో ఉంచండి
- అనుమానం ఉంటే 100కి లేదా 8712682041 నంబర్‌కు కాల్ చేయండి.

## డిజిటల్ సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

### - రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



*పాల్వంచ టౌన్, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఒక్క కార్డుతోనే ప్రభుత్వ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఫ్యామిలీ డిజిటల్ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిదిలోని 10వ వార్డు వర్తక సంఘం ప్రాంతంలో అదికారులు నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని తహసీల్దార్ వివేక్‌తో కలిసి కొత్వాల పరిశీలించారు. వారి వద్ద నుంచి సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, ఆర్ఐ రవికుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, బాలినేని నాగేశ్వరరావు, కందుకూరి రాము,పాబోలు నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేకు అందరూ సహకరించాలి

### - తహసీల్దార్ జి.వివేక్



*పాల్వంచ టౌన్:, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒకే రాష్ట్రం ఒకే కార్డు ఈ నెల 4వ తేదీన ప్రారంభించిన సందర్భంగా పైలెట్ ప్రాజెక్టుగా పాల్వంచ మున్సిపాలిటీలోని పదో వార్డును ఎంపిక చేశారు. ఇందులో భాగంగా శనివారం నిర్వహించిన సర్వేను తహసీల్దార్ వివేక్ పరిశీలించారు. ప్రయోగాత్మకంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల కోసం జరుగుతున్న కుటుంబ సభ్యుల నమోదు ప్రక్రియను పరిశీలించారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, బద్ది కిషోర్, కొమర్రాజు విజయ్, సాంబయ్య, ఇమ్మానుయేల్, అబ్దుల్లా, హుస్సేన్ నాయక్, ఇమ్రాన్, లపల్లి రాంబాబు, భార్గవ్, సుమన్ నాయక్, ఆర్ఐ రవీందర్‌లు పాల్గొని పరిశీలించారు.

## అమ్మవారి పూజలో త్రీటౌన్ సీఐ దంపతులు



*కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని త్రీటౌన్ సీఐ శివప్రసాద్ ఆకాంక్షించారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మత కులాలు వేరైనా మానవ కులానికి దేవుడు ఒక్కరే అని దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. శనివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిదిలోని మేదరబస్తీలో కొలువుదీరిన అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జరిగిన ప్రత్యేక పూజల్లో త్రీటౌన్ సీఐ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో విక్కీ బాయ్స్ యూత్ కమిటీ సభ్యులు రాము, సతీష్, శివ, మాజీ వార్డు కౌన్సిలర్ మాచర్ల శ్రీనివాస్‌లు పాల్గొన్నారు. సీఐ దంపతులకు ప్రత్యేక గోత్రనామార్చన పూజలు చేశారు.

### మాల మహానాడు ఆధ్వర్యంలో కాకా జయంతి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి వేడుకలను గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని సంఘం కార్యాలయంలో నిర్వహించారు. మాలెం మధు కాకా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ తీసుకురావడంలో ప్రధానపాత్ర పోషించినటువంటి వెంకటస్వామి జన్మదిన వేడుకలు నిర్వహించడం చాలా గర్వంగా ఉందని అన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

### పాండురంగాపురం ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

#### - పానిశెట్టి వెంకటేశ్వర్లు



*పాల్వంచ టౌన్:, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

జిల్లాలోని పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామస్తులు, రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతుగా బీజేపీ జిల్లా అదికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాండురంగాపురం గ్రామస్తులు వారి గ్రామంలో నెలకొన్న అనేక సమస్యలపై పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పోరాటం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. పాండురంగాపురం పంచాయతీలోని భూమి ఉన్న ప్రతీ రైతులకు తక్షణమే ఎలాంటి షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, అదే విధంగా ధరణి వద్దు అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ బుక్స్ ఇవ్వాలని కోరారు. పాండురంగాపురంలోని ప్రతీ రైతుకు రైతుబందు, రైతుబీమా సదుపాయం కల్పించాలని అన్నారు. పంచాయతీలో పండిస్తున్న పామాయిల్ రైతులకు డ్రిప్ సబ్సిడీ ఇవ్వాలని అన్నారు. తుమ్మల చెరువుకు, ఎర్రగడ్డ చెరువులకు రహదారులు ఏర్పాటు చేయాలని కోరారు. సీఎస్ఆర్ ఫండ్స్‌ను పాండురంగాపురం గ్రామాభివృద్ధికి కేటాయించాలని కోరారు. మీ ఉద్యమానికి బీజేపీ అండగా ఉంటుందని ఆయన ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో దాసరి రమేష్, బాబురావు, ఉపేందర్, లాలు, వెంకటేష్, నగేష్, మధుసూధన్‌రెడ్డి, ప్రశాంత్, నరేష్‌లు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో ప్రారంభమైన పౌరాణిక నాటకాలు ప్రారంభం

*పాల్వంచ టౌన్:, ప్రభాతవార్త:*



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పాల్వంచ పెద్దమ్మతల్లి గుడిలో తెలంగాణ పాల్వంచ కళాకారులచే పౌరాణిక రంగస్థల నాటకం నుంచి సీతా కల్యాణంలోని ఏకపాత్రలో లక్ష్మణుడు ఖాసీం, మరో పౌరాణిక సన్నివేశంలో శ్రీ వెంకటేశ్వరస్వామిగా రాంమోహన్‌రెడ్డి, నారధునిగా మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం, భక్తునిగా శ్రీపాద సత్యనారాయణ, మైసభ దుర్యోధన పాత్రలో పాకాలపాటి రోషయ్య చౌదరి, బ్రహ్మంగారి నాటకం నంఉచి పోతులూరిగా మెహబూబ్ బాషాలు ప్రేక్షకుల్ని బాగా అలరించారు.

## కేటీపీఎస్‌లో గడ్డం వెంకటస్వామి జయంతి



*పాల్వంచ:, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*

పాల్వంచ కేటీపీఎస్ 5వ దశ పరిపాలనా భవనంలో సీఈ ఎం. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో గడ్డం వెంకటస్వామి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఈతో పాటు ఎస్ఈలు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, జీవీ ధర్మారావు, పి.కృష్ణ, డీవైసీసీప రామారావు, ఎస్‌పీఎఫ్ ఆర్ఐ కిరణ్, ఫైర్ ఆఫీసర్ యడ్ల శ్రీనివాస్, భాగం రాధాకృష్ణలు పాల్గొన్నారు.

# అన్నపూర్ణాదేవిగా అమ్మవారి దర్శనం

*పాల్వంచ టౌన్, అక్టోబర్ 5 - ప్రభాతవార్త:*







మండలంలోని కేశవాపురం - జగన్నాథప.ఉరం గ్రామంలో వెలిసిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడిలో జరుగుతున్నదేవీ నవరాత్రి ఉత్సవాలు మూడోరోజు కూడా ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. రుత్వికులు, దేవస్థాన అర్చకులచే ఉదయం ప్రాతంఃకాల అర్చన, శ్రీ లక్ష్మీగణపతి హోమం, అనుష్టానం, వేదపారాయణ, నవగ్రహ పూజలు, శ్రీ సూక్తమన్య సూక్త పారాయణములు, సప్తశతి పారాయణం, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారాలు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం , రుద్రహోమం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామికి పూజలు చేశారు. ఛండీహోమంతో పాటు లక్ష కుంకుమార్చన చేశ్శారు. జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ దంపతులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందజేశారు.

## రుణమాఫీని వినియోగించుకోండి -బూసిరెడ్డి శంకర్‌రెడ్డి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించిన రూ.2లక్షల రుణమాఫీని ఇప్పటి వరకు రుణమాఫీ పరిధిలోకి రాని రైతులు ఈ నెల 7వ తేదీలోగా రైతులందరూ వినియోగించుకోవాల్సిందిగా అంతర్జాతీయగాంధీ పథం అధ్యక్షుడు డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు రుణమాఫీ కానీ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల వద్ద ఆధార్‌కార్డు, సంబంధిత బ్యాంకు అకౌంట్ నెంబర్, తదితర వివరాలను సమర్పించిపోటో దిగి రుణమాఫీకి అర్హులు కావాల్సిందిగా డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.2లక్షల రుణమాఫీ చరిత్రాత్మకమని ఈ సదావకాశాన్ని ప్రతి రైతు వినియోగించుకుని, రుణమాఫీకి అర్హులు కావాల్సిందిగా కోరారు.

## సంతానలక్ష్మిగా దర్శనమిచ్చిన లక్ష్మీతాయారమ్మవారు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం శరన్నవరాత్రోత్సవ ప్రయుక్త విజయదశమి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా దేవస్థానం ఆవరణం లోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారు అష్టలక్ష్మి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చి తరింపజేస్తున్నారు. ఈ తరుణంలో రెండవ రోజైన శనివారం సంతానలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ముందుగా అర్చకస్వాములు అమ్మవారి అభిషేకం నిర్వహించి సంతానలక్ష్మి అలంకరణ గావించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించి తన్మయత్వంతో పులకరించిపోయారు. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అనేకమంది మహిళలు అమ్మవారి ముందు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిచారు. అర్చకస్వాములు ఆదిలక్ష్మి అలంకారం విశిష్టతను వివరించారు. సంతానలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకోవడం వలన సంతాన భాగ్యంతో పాటు వద్యాబుద్దులు కూడా అందుతాయని తెలియజేశారు. 5.30 గంటల నుంచి 7 గంటల వరకు విశేష దర్బారు సేవ, నివేదన, మహామంత్రపుష్పం, ప్రసాద గోష్టి కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం 7 గంటల నుంచి 8.30 గంటల వరకు శ్రీరామయాణ ప్రవచనాలను చేశారు. రాత్రి 7.30 గంటల నుంచి 8.30 గంటల వరకు శ్రీ స్వామివారి తిరువీధి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కాటమయ్య రక్షక కవచం కిట్ పంపిణీ



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ కల్లు గీత కార్మికుల సహకార ఆర్థిక సంఘం ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్‌ను శనివారం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు పంపిణీ చేశారు. డా.తెల్లం మాట్లాడుతూ .. గౌడ్ వృత్తి చేసుకునే వారు 15 కిట్లను పంపిణీ చేశామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎవరికి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జగ్రత్తగా చేతివృత్తులు చేసుకోవాలన్నారు. గౌడ్ సంఘం నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్డీవో దామోదర్‌రావు, ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామరాజు, డిస్ట్రిక్ట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఈ.ఇందిరా, అసిస్టెంట్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ విజయలక్ష్మి, మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, ఎం.డి.వాజ్, రత్నం రజనీకాంత్, ముక్కా సుధాకర్, భీమవరపు వెంకటరెడ్డి, రాజశేఖర్, యూత్ నాయకులు గాడి విజయ్, పుల్లగిరి నాగేంద్ర, జమిర్, గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాజుగౌడ్, దుమ్ముగూడెం మండల గౌడ్ సంఘం అధ్యక్షుడు వెంకన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### భద్రాచలం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన డీ.హెచ్.రవీంద్రనాయక్

-రోగులకు అందుతున్న వైద్యం పట్ల సంతృప్తి





భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుతున్న వైద్యంపై తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ డా.రవీంద్రనాయక్ సంతృప్తిని వ్యక్తం చేశారు. శనివారం భద్రాచలం ఏరియా ఆసుపత్రిని ఆయన తనిఖీ చేశారు. ముందుగా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆసుపత్రికి చేరుకుని అక్కడి వైద్యులు, సిబ్బంది పనితీరు, హాజరు శాతాన్ని పరీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీహెచ్ మాట్లాడుతూ .. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను కలిగి ఆసుపత్రిలో అందుతున్న వైద్యంపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గిరిజనులకు అందిస్తున్న వైద్యంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైద్యాన్ని ప్రజల చెంతకు చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల వైద్య సేవలను ప్రజలకు అందించాల్సిన బాధ్యత వైద్యులు, సిబ్బందిపై ఉందని, గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఆసుపత్రుల్లో మందులు వాటి నిల్వల స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రులకు నిరంతరం విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, అత్యవసర వాహనాలు అందుబాటులో ఉంచాలని, పిల్లలకు సమయంలో టీకాలు వేసే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి కావాల్సిన వసతులు, సౌకర్యాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కావాల్సిన పనులపై ఒక నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది కొరత ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ డీహెచ్ దృష్టికి తీసుకుని వెళ్లగా సానుకూలంగా స్పందించి త్వరలో పూర్తి స్థాయి నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఆయన వెంట జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డా.భాస్కర్‌నాయక్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రామకృష్ణ, డిప్యూటీ డెమో ఫైజ్‌మొహియుద్దీన్, డా.కళ్యాణ్, ఆసుపత్రి ఆర్.ఎం.వో తదితరులు పాల్గొన్నారు.

## 102 వాహనంలో తరలిస్తున్న అక్రమ టేకు కలప పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షల నిమిత్తం పీహెచ్‌సీకు తీసుకుని వచ్చి తిరిగి వారి గ్రామాల్లో దింపేందుకు, ఆసుపత్రిలో డెలివరీ అయిన అనంతరం తల్లి, బిడ్డను క్షేమంగా తమ ఇండ్లకు తరలించేందుకు మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం 102 వాహనాన్ని ప్రవేశపెట్టగా కొంతమంది దురాశ పరులు ఆ వాహనాల్లో అక్రమ వ్యాపారం చేస్తూ పట్టుబడ్డ వైనం దుమ్ముగూడెం మండలంలో జరిగింది. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దుమ్ముగూడెం మండలంలోని రాయగట్టు, చిన్ననల్లబెల్లి గ్రామాల మధ్య 102 వాహనంలో అక్రమంగా టేకు దిమ్మలను తరలిస్తుండగా దుమ్ముగూడెం పోలీసులు పట్టుకుని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. శుక్రవారం రాత్రి దుమ్ముగూడెం సీఐ బీ.అశోక్‌బాబు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చిన్ననల్లబెల్లి, రాయగట్టు గ్రామాల మధ్య ఒక 102 వాహనం పోలీసులను చూసి అతివేగంగా నడుపుతూ వెళ్లడంతో పోలీసులు ఆ వాహనాన్ని వెంబడించారు. పోలీసులు వెంబడించడాన్ని చూసి 102 వాహనాన్ని వదిలి డ్రైవర్ పరారయ్యాడు. 102 వాహనాన్ని తనిఖీలు చేయగా .. అందులో టేకు దిమ్మలను గుర్తించారు. దీంతో 102 వాహనాన్ని టేకు దిమ్మలను దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించి ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. దీంతో దుమ్ముగూడెం ఎఫ్‌ఆర్‌వో కమల సిబ్బంది టేకు దిమ్మలతో ఉన్న ఆ వాహనాన్ని దుమ్ముగూడెం అటవీ రేంజ్ కార్యాలయానికి తరలించారు. సుమారు 83,042లుగా విలువ చేసే ఏడు దిమ్మలను గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు





ఎర్రుపాలెం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్దిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం అమ్మవారు గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఐదుగంటల నుంచి నిత్య అర్చనలు, అనుస్థానములు, హోమాలు, మండపారాధనలు నిర్వహించారు. 11గంటల నుంచి పురుష సూక్త శ్రీసూక్త హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకిసేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, సిబ్బంది విజయకుమారి, మురళీమోహన్‌శర్మ, రాజీవ్‌శర్మ, వేదపండితులు పాల్గొన్నారు.

## వన్యప్రాణులపై అవగాహన సదస్సు



ముదిగొండ అక్టోబర్ 05, ప్రభాతవార్త :

ముదిగొండ మండలం కమలాపురం గ్రామంలో సాయి మెరిట్ స్కూల్లో అటవీశాఖ వారి ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవములు సందర్భంగా వన్యప్రాణులను ఎలా కాపాడాలి వాటిని ఎలా సంరక్షించాలి విద్యార్థిని, విద్యార్థులకు అటవీ అధికారులు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కూసుమంచి రేంజ్ ఆఫీసర్ పి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ శంకరయ్య, డిఆర్ఓ. కెవి. రామారావు, ఎఫ్‌యస్‌వో డానియల్, బీట్ ఆఫీసర్లు నరసింహారావు, వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సాయి మెరిట్‌లో బతుకమ్మ సంబరాలు

ముదిగొండ అక్టోబర్ 05, ప్రభాతవార్త :



మండల పరిధిలోని కమలాపురంలోని సాయి మెరిట్ విద్యా సంస్థల్లో శనివారం కరస్పాండెంట్ కందుల శంకరయ్య ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి రకరకాల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో కోలాటం నృత్యాలతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు బతుకమ్మ పండగ విశిష్టతను గురించి క్లుప్తంగా వివరించారు. మహిళా టీచర్ల కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరంపల్లి వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు లాభదాయక ఆయిల్ ఫామ్ పంట వేయాలి

**రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు**

**రైతు సంక్షేమ పథకాలను క్రమక్రమంగా అమలు చేస్తున్నాం**

**సంక్రాంతి నాటికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలి**

**రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**రఘునాథపాలెం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** మండలంలోని రైతులు లాభదాయకమైన ఆయిల్ ఫామ్ సాగు చేయాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలంలోని కోటపాడు, విఆర్‌బంజర, జికెబంజర,పాపటపల్లి, చిమ్మపూడి గ్రామాల్లో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో జికె బంజర గ్రామంలో రూ.17లక్షల అంచనాతో చేపట్టే 5 అంతర్గత సిసి రోడ్ల పనులకు, విఆర్.బంజర గ్రామంలో రూ.21లక్షలతో చేపట్టే 4అంతర్గత సిసి రోడ్డు పనులకు, పాపటపల్లి గ్రామంలో రూ.13.5లక్షలతో చేపట్టే 10అంతర్గత సిసి రోడ్డు పనులకు, కోటపాడు గ్రామంలో రూ.56లక్షల 50వేల వ్యయంతో చేపట్టిన 23 అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు, చిమ్మపూడి గ్రామంలో రూ.90లక్షలు వ్యయంతో చేపట్టిన 20అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు సిఆర్ఆర్ నిధుల ద్వారా రూ.2కోట్ల 85లక్షల వ్యయంతో చేపట్టిన కోటపాడు నుంచి పాపటపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సరిగ్గా పూర్తి చేయాలని మంత్రి అన్నారు. మండలంలో స్థలం ఉండి ఇండ్లు లేని పేదల జాబితా ఫోటోలతో సహా తయారు చేయాలని, వివరాలను పంచాయితీ కార్యదర్శుల ద్వారా సేకరించాలని మంత్రి అన్నారు. ఖమ్మం నుంచి డోర్నకల్ వెళ్లే బస్సు బుగ్గ బంజర గ్రామం వయా వెళ్లే విధంగా చూడాలని ప్రజలు కోరారు. ఈ అంశాన్ని పరిశీలించి ప్రజలు ప్రయోజనార్థం చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. పామాయిల్ సాగు చేసిన మిర్చి పంట అంతర్ పంట కింద సాగు చేయవచ్చని, రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని మంత్రి సూచించారు. 2లక్షలపై రుణాలు ఉన్న రైతులకు కూడా త్వరలో షెడ్యూల్ ప్రకటించి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, రైతు భరోసా పథకం త్వరలో అమలు అవుతుందని మంత్రి తెలిపారు. పంటల భీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, రైతుల తరపున పూర్తి స్థాయిలో భీమాను ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రఘునాథపాలెం మండలం రైతు పూర్తి స్థాయిలో ఆయిల్‌ఫామ్ పంటలు వేయాలని, రాబోయే నెలలో ఎత్తిపోతల పథకంపెట్టి మండలంలోని అన్ని గ్రామాలకు సాగర్ నీళ్ల తీసుకువచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని, ధైర్యంగా రైతులంతా మొక్కలు వేయాలని, రైతులకు మంచి ఆదాయం వస్తుందన్నారు. జమ్ముల బాగు బావిలో క్లీనింగ్ చేయాలని, త్రాగునీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రెండు పడక గదుల పెండింగ్ పనులు పూర్తి చేసి సంక్రాంతి నాటికి లబ్ధిదారులకు అందజేయాలని మంత్రి ఆదేశించారు. మండలంలో పెండింగ్ ఉన్న 2అంగన్‌వాడి భవనాలు, లింక్‌రోడ్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ పంచాయితీరాజ్, వెంకట్‌రెడ్డి, తహశీల్దార్ విల్సన్, ఎంపిడివో ఆశోక్, ఎంపిఓ శ్రీనివాసరెడ్డి, డిఈ మహేష్, ఏఈ చిరంజీవి, వ్యవసాయశాఖ ఏఓ ప్రజా ప్రతినిధులు, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్**

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు విస్తృత ప్రచారం చేపట్టాలి**

**వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై సమీక్ష చేసిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** అర్హత గత ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయులు, నవంబర్ 6లోపు వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు అయ్యేలా పటిష్ట కార్యచరణ చేపట్టాలని జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కోసం అక్టోబర్ 16,25 తేదిలలో వార్త పత్రికలలో మొదటి, రెండవ రిపబ్లికేషన్ నోటిసులు జారీ చేయడం జరుగుతుందని అర్హులైన ఉపాధ్యాయులు, నవంబర్ 6లోపు ఫారం 19 ద్వారా ఎమ్మెల్సీ ఓటర్లుగా నమోదు కొరకు దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2019 జరిగిన గత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో జిల్లా నుండి మొత్తం 3634 మంది ఉపాద్యాయులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లుగా నమోదయ్యారని, ఇందులో 2318 మంది పురుష, 1316 మంది మహిళా ఉపాధ్యాయులు ఉన్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. గతంలో నమోదు చేసుకున్న వారు జరగబోయే ఎన్నికలకు తిరిగి ఓటరుగా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ అన్నారు. 1నవంబర్ 2024కు ముందు 6 సంవత్సరాలలో కనీసం మూడు సంవత్సరాల పాటు సెకండరీ స్కూల్ కంటే తక్కువ స్థాయి కాకుండా విద్యాబోదనలో నిమగ్నమై ఉన్న ఉపాధ్యాయులు ఓటరుగా నమోదుకావడానికి అర్హులని అదనపు కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల నియోజకవర్గాలకు సంబంధించి ఓటర్ల జాబితాలను ఎన్నికల ముందు ప్రతిసారి కొత్తగా తయారుచేస్తామని, గతంలో ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వ్యక్తులు కూడా తప్పనిసరిగా ఫారం-19 ప్రకారం నూతనంగా దరఖాస్తును నవంబర్6లోపు సమర్పించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ అన్నారు. అర్హులైన ఉపాధ్యాయులు తమ దరఖాస్తులను సంబంధిత సర్టిఫికెట్లను జత చేస్తూ ఫారం 19 ప్రకారం తహశీల్దార్ కార్యాలయం, రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నందు మాన్యువల్‌గా లేదా సిఈవో తెలంగాణ.ఎన్ఐసి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో అన్‌లైన్ ద్వారా నవంబర్ 6లోపు దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.



## రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విడివోస్ కాలనీ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్లో విడిఓస్‌కాలనీ క్యాంపస్‌లో విద్యార్ధిని, విద్యార్థులు,ఉపాధ్యాయులు ఈనెల 12వ తేదిన దసరా పండుగ, విజయదశమి పర్వదినాన్నిపురస్కరించుకొని తెలంగాణ ఆడపడుచులు జరుపుకొను నవరాత్రుల పూజలో భాగంగా తంగేడుపూలు, బంతి, చామంతి, రకరకాల పువ్వులతో పేర్చిన బతుకమ్మలను తయారు చేశారు. విద్యార్థులందరు సాంప్రదాయ వస్త్రాలను ధరించి గౌరమ్మను ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో ఆడుతూ,పాడుతూ చప్పట్లు కొడుతూ విద్యార్థునులు, ఉపాధ్యాయినులు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకున్నారని పాఠశాల డైరెక్టర్లు ఆర్.వి.నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ నీలిమా మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ పండుగను ప్రాచీనకాలం నుండి సాంప్రదాయకంగా జరుపుకుంటున్నామని తెలియజేశారు. మహిళలకే పరిమితమైన ఈ పండుగ ఒకరి మధ్య ఒకరికి స్నేహభావాన్ని పెంపొందించుకోవటానికి దోహదపడుతుందని, ఈ తరం విద్యార్థులకు మన సంస్కృతి, సాంప్రదాయాలపట్ల గౌరవం,అవగాహన కలిగించుటకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇంత చక్కటి కార్యక్రమం విజయవంతం కావటానికి కృషి చేసిన తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు పాఠశాల ప్రిన్సిపల్ టి.గోపాలకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన చింతనిప్ప కృష్ణ చైతన్య

**సంతోష్ మెమోరియల్ టోర్నీలో పాల్గొంటున్న 40క్రికెట్ జట్లు**

**ఖమ్మం స్పోర్ట్స్,అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



స్థానిక ఎస్ఆర్‌అండ్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రారంభించారు. సంతోష్ మెమోరియల్ టోర్నమెంటక్ష జిల్లా వ్యాప్తంగా పలు మండలాల నుంచి 40 క్రికెట్ క్రీడా జట్లు పాల్గొంటున్నాయి. టోర్ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతనిప్పు కృష్ణ చైతన్య క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభ మ్యాచ్‌ను టాస్ వేసి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ సంతోష్ మోమోరియల్ ట్రస్ట్ తరపున క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. జిల్లా నలుమూలల నుంచి పాల్గొన్న క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో గెలుపు ఓటములను స్ఫూర్తిగా తీసుకొని పోటీపడాలన్నారు. టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న ట్రస్ట్ నిర్వాహకులు సామాజిక బాధ్యతతో క్రీడా,సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు మార్గదర్శకంగా ఉంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బలుసు మురళీకృష్ణ, ట్రస్ట్ బాద్యులు కోమటిల్లి సాయి కృష్ణ చైతన్య, కోనపర్తి గోపి, ఆలేటి వెంటేష్, కొమ్ము మహేష్, కె.సాయి భరత్ చౌదరి, అభి,నాని, హనీస్, పి.సాయి,సాయి చందు తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ పోటీల నిర్వహణతో కళాశాల మైదానమంతా కోలాహాలంగా మారింది.

## మహిళలను అభివృద్ధి పర్చడమే ధ్యేయం

### బ్యాంకర్స్ కమిటీ మీటింగ్‌లో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం అర్బన్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** మహిళలను అభివృద్ధి పర్చడమే ధ్యేయమని మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు. బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ శనివారం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం ద్వారా వస్తువుల ఉత్పత్తుల కోసం లోన్స్ మంజూరి చేయాలని, గ్రూప్ యూనిట్స్ స్థాపన కోసం వివిధ పథకాల ద్వారా లోన్స్ గురించి బ్యాంకు అధికారులకు తెలియజేశారు. దీని వల్ల మహిళలు ఆర్థికస్వాలంబన కొరకు ఈ లోన్ల ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిమ్, మెప్మా టిఎంసి సిఒస్, బ్యాంక్ సిబ్బంది, మహిళాశక్తి సంఘాలు పాల్గొన్నాయి.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## సిరిచైతన్య జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** నగరంలో త్రిటౌన్ ప్రాంతంలోని సిరిచైతన్య కళాశాల నందు కళాశాల ప్రిన్సిపల్ గుంటూరు సోమయ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా కళాశాల విద్యార్థినులతో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ హైకోర్టు న్యాయవాది గుంటూరు వేణుగోపాల్ పాల్గొనటం జరిగింది. విద్యార్థినులు బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చావ రామారావు, పత్తికొండ శ్రీనివాసులు, ఈ.రాంబాబు, భాస్కర్, ప్రసాద్, శ్రీలత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాన్ని బలోపేతం చేయండి



### న్యాయశాఖ ఉద్యోగులకు జిల్లా జడ్జి సూచన

**ఖమ్మం లీగల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** ఖమ్మంజిల్లా న్యాయశాఖ ఉద్యోగులు నిర్వహిస్తున్న సహకార పరపతి సంఘాన్ని ఉద్యోగులందరూ కలిసికట్టుగా బలోపేతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ పిలుపునిచ్చారు. న్యాయశాఖ ఉద్యోగుల పరపతి సంఘానికి వచ్చిన లాభాలను సభ్యులకు పంచే కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయమూర్తి న్యాయశాఖ ఉద్యోగులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు లక్షల రూపాయల వ్యక్తిగత రుణము ఇచ్చే అవకాశం ఉన్న పరపతి సంస్థ ఇంకా బలోపేతం అయితే ఐదు లక్షల వరకు రుణం మంజూరు చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాజు, పరపతి సంఘం బాధ్యులు వెంకటేశ్వరరావు, ఉపేందర్‌రావు, జిల్లా కోర్టు ముఖ్య పరిపాలన అధికారి బి.హరికృష్ణ, నాజర్, కె.రాధేశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** సారథినగర్ ఎఫ్‌సిఐ గోడౌన్ ప్రాంతంలో దేవి నవరాత్రోత్సవాల ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శ్రీమాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అన్న వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 48వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిమ గల అమ్మవారి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మహిళలకు అందరికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వివిధ రూపాలలో దర్శనమిస్తున్న అమ్మవారి కృపాకటాక్షములు ప్రజలందరిపై ఉండాలని ఆ దిశగా అమ్మవారిని వేడుకొని అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, నరేష్, రాజు, సునీల్, ఉత్సవ కమిటీ సభ్యులు కృష్ణకుమారి, శ్రావణి, ఉమ, రూపాదేవి, అనిత, స్రవంతి, కృష్ణవేణి, కవిత తదితర మిత్రులు పాల్గొన్నారు.

## సిద్దంశెట్టికి సేవా పురస్కారం

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



తెలంగాణ ఆర్యవైశ్య సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దంశెట్టి శ్రీకాంత్‌కు సేవా పురస్కారం లభించింది. ఆధ్యాత్మిక, సేవా రంగాల్లో చేసిన కృషికి గాను పూజ్య బాపూజీ 155వ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆర్‌కె కళా సాంస్కృతిక ఫౌండేషన్ వారిచే శ్రీ బాలాజీ విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు సిద్దంశెట్టి నాగమణి, కొదుమూరి భద్రయ్య, కొంకిమళ్ల మృత్యుంజయరావు, తేలుకుంట్ల ఓంకార్, ధనుంజయ, భిక్షమయ్య, చెదే జనార్దన్, వెలంపల్లి వెంకట సుబ్బారావు, ప్రతాపని బ్రహ్మానందం, దేవరశెట్టి నాగమురళి, సోమా శశికాంత్, శశాంక్, తదితరులు పురస్కార గ్రహీత సిద్దంశెట్టి శ్రీకాంత్‌ను అభినందించారు. భవిష్యత్తులో సేవా రంగంలో ముందుండి మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు.

## మానసాదేవి అలంకారంతో దర్శనమిచ్చిన అమ్మవారు

### ముఖ్యఅతిథిగా జడ్జి జి.రాజగోపాల్ -విద్యులత

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** నగరంలోని గుట్టలబజారులోని శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి దేవాలయంలో 48వ శరన్నవరాత్రోత్సవములో భాగంగా శనివారం శ్రీమానసాదేవి అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సుప్రభాతసేవ, గణపతిపూజ, మండపార్చనలు, అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృతాభిషేకములు, అర్చన, నవగ్రహజపములు, నవగ్రహ ఆరాధనలు, కోవెల సేవ, అమ్మవారికి కుంకుమార్చన, అవతారమూర్తి సహిత మూలమంత్రపూర్వక, అలంకార దేవతా హవనములు, నరఘోష శత్రుఘోష, పరిహారార్థం మహాసుదర్శన హోమములు, సర్వాభివృద్ధికై ఆదిత్యాది నవగ్రహ హవనములు వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి జి..రాజగోపాల్, విద్యులత దంపతులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేళ్ల చెర్వు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దేవత అనిల్‌కుమార్, కోశాధికారి కొత్త మాసు హేమసుందరరావు పాల్గొన్నారు.

# ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు



### అన్నపూర్ణ రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** నగరంలో గాంధీచౌక్‌లోని ఉమెన్స్ కాలేజి సమీపంలో మెగా డైమండ్ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు, 3టౌన్ ఏరియా కో ఆర్డినేటర్ యర్రం బాలగంగాధర్ తిలక్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణను లాంఛనంగా ప్రారంభించారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గమ్మ తల్లిని ప్రజలు అధిక సంఖ్యలో దర్శించుకుంటున్నారని, దేవి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారిని దర్శించుకుంటే జీవితం తరిస్తుందని భక్తుల నమ్మకమని తిలక్ తెలిపారు. అమ్మవారి పూజల్లో భక్తకోటి అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించాలని తిలక్ తెలిపారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు ఆయా రోజుల్లో ప్రత్యేక అలంకరణతో దర్శనమిస్తారని భక్తులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కరుణాకటాక్షాలు పొందాలని పవన్ వర్మ అయ్యగారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు గూడెపు నాగరాజు, పిల్లుట్ల వెంకన్న, కన్నన్ సర్వన్, సీతారాం, సత్యసాయి కుమ్మరికుంట్ల, వంశీ, నూనెలక్ష్మి, కాంతారావు, అర్వపల్లి నవీన్‌కుమార్, గంధం రాజేష్, వెలిశాల కార్తీక్, పవన్, గరిదేపల్లి యాదవ్, బలరాం యాదవ్, వై.రమేష్, కోయపల్లి తారకరామ్, సున్నాసాయి, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

### జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.చంద్రశేఖర్‌రావు

**ఖమ్మం లీగల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**



విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.చంద్రశేఖర్‌రావు శనివారం అన్నారు. శనివారం నగరంలోని బాలాజీనగర్‌లో గల బాలలసదనంను సందర్శించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలకు కనీస వసతులు అందుతున్నాయా లేదా అని నిర్వాహకులకు అడిగి తెలుసుకున్నారు. చట్టాలపై అవగాహన వ్యక్తిత్వ వికాసం పెంపొందించేందుకు తగిన నైపుణ్యతలను గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు, బాలల సదనం పర్యవేక్షణాధికారి వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.




# విద్యార్థులు శిక్షణా నైపుణ్యం పెంచుకోవాలి

**- ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు పారిశ్రామిక విద్య అవసరం**

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో ఏటీసీ భవన్‌కు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 5 :*



విద్యార్థులు శిక్షణా నైపుణ్యం పెంచుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఆవరణంలో ఏర్పాటుచేసిన కన్వీకేషన్ పుస్తకాల పంపిణీ, ఏటీసీ భవన్‌కు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు పారిశ్రామిక విద్య ఎంతో అవసరమని అన్నారు. 2008లో మణుగూరు ప్రభుత్వ ఐటీఐని తన హయాంలో ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఐటీఐ అభివృద్ధి కోసం ఎంతో కృషిచేస్తున్నానని, ప్రస్తుతం ఐటీఐలో అంతర్గతరోడ్ల నిర్మాణం కోసం రూ.10లక్షలు, ప్రహరీగోడ నిర్మాణానికి రూ.10లక్షలు, ఆర్వో ప్లాంటు కోసం రూ.10లక్షలు కేటాయించడం జరిగిందని పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారమైనా అందించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. అందరికీ పుస్తకాలు అందుబాటులో ఉండవనే ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ అందించే పుస్తకాలను సద్వినియోగం చేసుకొని మంచి క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. విద్యార్థులకు పుస్తకాలు అందించిన ఐటీసీ వారికి, జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతశిఖరాలకు ఎదగాలన్నారు. అనంతరం ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిపికెట్ల పంపిణీ చేసి ప్రతిభావంతులైన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్, ట్రైనింగ్ ఆఫీసర్ రవి, సూరింటెండెంట్ జ్యోతిరాణి, సీనియర్ అసిస్టెంట్ సయ్యాద్ ఇక్తాకర్, ఏటీవోలు మయ్యా శ్రీనివాసరావు, జీవీ.కృష్ణారావు, ఎ.నర్సయ్య, ఏటీసీ ఇన్‌చార్జి రాజు, మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అట్రాసిటీ కేసులను ఉపసంహరించుకోవాలి

**- జిల్లా ఎస్పీకి మాజీ ఎమ్మెల్యే రేగా వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 5 :*



పినపాక నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా పెట్టిన అట్రాసిటీ కేసులను ఉపసంహరించుకోవాలని కోరుతూ పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం జిల్లా ఎస్పీ రోహిత్‌రాజును కలిసి వినతిపత్రం అందజేశారు. పినపాక నియోజకవర్గంలోని అన్నిమండలాల్లో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలపై స్థానిక కాంగ్రెస్‌నేతలతో బలవంతంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేయించి వేధింపులకు గురిచేస్తున్నారని, తక్షణమే అక్రమంగా బీఆర్ఎస్‌పార్టీ నేతలపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని జిల్లా ఎస్పీని కోరినట్లు, జిల్లా ఎస్పీ స్పందించి పెట్టిన కేసులపై విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీనిచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు.

## కాకా స్ఫూర్తితో సేవలు అందజేయాలి

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 5 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శనివారం తెలంగాణ తొలితరం ఉద్యమనేత జి.వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఏరియా జీఎం దుర్గం రామచందర్ జి.వెంకటస్వామి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. తొలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. సింగరేణి సంస్థ సింగరేణీయులపట్ల ప్రత్యేక అభిమానం చూపుతూ ఎన్నో అమూల్యమైన సేవలు అందించారని అన్నారు. వారిచ్చిన స్ఫూర్తితో రాష్ట్రానికి, సమాజానికి, సింగరేణి విలువైన సేవలు అందజేయాలని అప్పుడే కాకా నిజమైన వారసులమని నిరూపించుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎంలు ఎస్.రమేష్, కె.వెంకట్రావు, ఏరియా సర్వే ఆఫీసర్ శైలేందర్‌కుమార్, పాత్రుడు, రమేష్, శ్రీనివాస్, రామేశ్వరరావు, బాబుల్‌రాజ్, నబీ, రామనరసయ్య, షాబుద్దీన్, సురేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఈపీ ఆపరేటర్లకు ఇంటర్వ్యూలు

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 5 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాప్ నందు శనివారం కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో విధులు నిర్వహిస్తున్న డీగ్రేడు ఈపీ ఆపరేటర్లకు సీగ్రేడు పదోన్నతుల ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్సనల్) రమేష్, ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, సుదర్శన్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, కృష్ణ, వెంకటేశ్వర్లు, సింగు శ్రీనివాస్, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి సన్మానోత్సవం

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 5 :*



మణుగూరు సబ్‌డివిజన్ నందు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన కె.జీవన్‌కుమార్ డీఈగా పదోన్నతి పొందిన సందర్భంగా శనివారం మణుగూరు విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పదోన్నతి సన్మానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదోన్నతిపై భద్రాచలం వెళుతున్న కె.జీవన్‌కుమార్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏడీఈ టి.వేణు, ఏఏవో పద్మావతి, సింగరేణి మాజీ ఏజీఎం నర్సిరెడ్డి, చర్ల ఏఈ యోహాన్, మణుగూరు ఏఈ జి.వేణుగోపాల్, ఏఈలు, జేఏవోలు, లైన్‌మెన్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు న్యాయం చేయండి

**-జిల్లా కలెక్టర్‌కు నిర్వాసితుల వినతి**

*మల్హార్‌రావు, అక్టోబర్ 5, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచర్ల మరియు ఆమ్లేట్ విలేజ్ కాపురం గ్రామాలలో జెన్‌కో ఆధ్వర్యంలో ఏఎంఆర్ సంస్థ నిర్వహిస్తున్న ఉపరితల బొగ్గు గనుల వలన తాము సర్వం కోల్పోయామని, గతంలో జెన్‌కో అధికారులు, ప్రభుత్వ అధికారులు తమకు న్యాయం చేస్తామని హామీలు ఇవ్వడం తప్ప చేసిందేమీ లేదని గడచిన 10సంవత్సరాలలో ప్రత్యక్ష నరకం అనుభవిస్తున్న ఉపరితల బొగ్గు గనుల భూనిర్వాసితులకు న్యాయం చేయాలని, డేంజర్ జోన్ పరిధిలో గల ఇండ్లను, మిగులు భూములను వెంటనే సేకరించి తమను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని శనివారం తాడిచర్ల భూనిర్వాసితులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ..ఈప్రాంత ప్రజలకు భూములు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు ఉపాధి కల్పిస్తామని, ఉద్యోగాలు ఇప్పిస్తామని మభ్యపెట్టి భూములు సేకరించిన జెన్‌కో అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోగా మోతాదుకు మించి బ్లాస్టింగ్‌ని నిర్వహించడం వలన డేంజర్ జోన్ పరిధిలో నివాసం ఉంటున్న ప్రజలు దినదిన గండంగా గడుపుతున్నారని వారు వివరించారు. గతంలో తాము ధర్నా నిర్వహించిన సందర్భంలో అప్పటి ర్డిఓ, డిఎస్పీ జన్‌కో అధికారులు నాలుగు నెలల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకున్న పాపన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డేంజర్‌జోన్ పరిధిలో గల ఇండ్లను సేకరించి, నిర్వాసిత కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సభ్యురాలు రావుల కల్పన, బండి రాజయ్య, అక్కపాక సమ్మయ్య, అర్ని సత్యనారాయణ, రామిడి గట్టయ్య, బొబ్బిలి రమేష్, మల్లేష్, కామ బాపు, పాల్గొన్నారు.

## కేటికే 6వ గని ఆవరణలో మహాఅన్నదానం

*భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త*

శ్రీదేవిశరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని ఆవరణలో గల శ్రీ విజయదుర్గ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గని మేనేజర్ రాంభరోస్ మెహతో, సేఫ్టీ ఆఫీసర్ నాగరాజు, సెక్షన్ ఆఫీసర్ మహేందర్, వెంటిలేషన్ ఆఫీసర్ శివ, ఆలయ కమిటీ కన్వీనర్‌లు అన్నం వెంకటేశ్వర్లు, సురిమిళ్ల శ్రీనివాస్, ఏఐటియుసి, ఐఎన్‌టియుసి ఫిట్ సెక్రటరీలు పి శ్రీనివాస్, చిరుత లక్ష్మీనారాయణ తదితరులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గని ఆవరణలో జరిగిన మహాఅన్నదాన కార్యక్రమంకు పట్టణంలోని కార్మిక కుటుంబాలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## మెప్మా సిబ్బంది, ఆర్పీలకు మెప్మా కార్యాక్రమాలపై రివ్యూ

*భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం మెప్మా సిబ్బంది, ఆర్పీలకు మెప్మా కార్యక్రమాలపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెప్మా కార్యక్రమాల్లో మహిళాశక్తికి సంబందించిన టార్గెట్‌లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే బ్యాంకు లింకేజి, నూతన సంఘాల ఏర్పాటు గురించి మెప్మా సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ రాజేశ్వర్, మెప్మా డీఎంసి రాజేశ్వరి, ఏడిఎంసి శ్యాంబాబు, సీవో నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆద్వర్యంలో కాకా జయంతి

*భూపాలపల్లి, అక్టోబర్05, ప్రభాతవార్త*

కేంద్ర మాజీ మంత్రి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జి వెంకటస్వామి జయంతిని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణి యాజమాన్యం శనివారం నిర్వహించింది. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కాక వెంకటస్వామి చిత్ర పటానికి భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు, సింగరేణి జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్‌హుస్సేన్ పూలమాల వేసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలకు చెందిన నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య, నాయకులు అప్పం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గంధంపల్లిలో అందని మిషన్ భగీరథ నీరు -స్పందించి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**బయ్యారం,అక్టోబర్5,ప్రభాతవార్త:** మండలంలోని గంధంపల్లి, కొత్తపేట గ్రామపంచాయతీ పరిధిలో పలు కాలనీ వాసులకు మిషన్ భగీరథ నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో విషయం తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య తన సొంత నిధుల నుండి రూ.5లక్షలు మంజూరు చేసి శనివారం రక్షిత మంచినీటి పైప్‌లైన్ పనులు ప్రారంభించారు. వెంటనే స్పందించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు కారుపోతుల రామ్మూర్తి, ధనసరి వీరభద్రం, రాంబాబు, బాలరాజు, సతీష్, శ్రీను, సంతోష్, లింగయ్య, రామయ్య, అశోక్‌రెడ్డి, ఉపేంద్ర, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## నరేష్‌రెడ్డి మరణం బాధాకరం -సొసైటి చైర్మన్ మధుకర్‌రెడ్డి



**బయ్యారం,అక్టోబర్5,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి అకాల మరణం బాధాకరం అని బయ్యారం సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి అన్నారు. శనివారం నరేష్‌రెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ముసలయ్య, చాపల శ్రీను, నాగేశ్వర్‌రావు, వెంకటపతి తదితరులు ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాక



**మహబూబాబాద్,అక్టోబర్5,ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గడ్డం వెంకటస్వామి అని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. శనివారం కాక 95వ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర,రాష్ట్ర మంత్రిగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా విశిష్ట సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నర్సింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, సురేష్, డిహెచ్ఓ మరియన్న, డిఎఓ విజయనిర్మల, కలెక్టరేట్ పర్యవేక్షకులు బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఊర్లకు వెళితే పోలీసులకు సమాచారం ఇవ్వండి: డిఎస్‌పి చంద్రబాను

**ఇల్లెందు, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** దసరా పండుగ సందర్భంగా ఇల్లెందు పట్టణ, మండల ప్రజలు ఎవరైనా ఇళ్లు వదలి ఊర్లకు వెళ్లినా, ఇళ్లకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లినా వారు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని డిఎస్‌పి చంద్రబాను సూచించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండుగ సందర్భంగా ఎలాంటి దొంగతనాలు, నేరాలు జరగకుండా రాత్రి సమయంలో వాహనాల్లో పోలీసులు పెట్రోలింగ్ చేస్తారన్నారు. 8712682069, 8712682070, 100 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.



## కాంగ్రెస్ నాయకులు సత్తయ్యకు పితృవియోగం

**కురవి,అక్టోబర్5,ప్రభాతవార్త:** మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని సత్తయ్య తండ్రి మరణించడంతో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నారాయణ రాజేందర్ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట జగన్మోహన్‌రెడ్డి, మిర్యాల లక్ష్మయ్య, వీరన్న, నాగరాజు, బుక్క నాగరాజు, వీరన్న, కృష్ణ, కొంతం వీరన్న తదితరులు ఉన్నారు.

## పేదలకు సిపిఐ చేయూత

**మరిపెడ,అక్టోబర్5,ప్రభాతవార్త:** ఇటీవల కూరిసిన భారీ గాలివానకు మండలంలో గండెపూడి గ్రామంలో చెట్టుకూలడంతో దళితుల ఇండ్లు నెలమట్టం కాగా విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు ఒక్కో కుటుంబానికి 25కిలోల బియ్యం అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి గుండగాని మధుసూదన్ మాట్లాడుతూ ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్నా అధికారులు వచ్చి చూసి వెళ్లారే తప్పా వారికి ఎలాంటి తక్షణ సహాయం



అందజేయలేదని విమర్శించారు. నష్టపోయిన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని కోరారు. అదేవిధంగా గత ఆగస్టులో కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన వారికి నష్టపరిహారం అందజేయాలన్నారు. లేనియెడల బాధితులతో కలసి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, షరీఫ్, ఇమామ్‌సాబ్, ఉప్పలయ్య, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ టవర్‌ను తొలగించాలి



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,అక్టోబర్5,ప్రభాతవార్త:** పట్టణంలోని అడ్వకేట్ కాలనీలో రిలయన్స్ టవర్‌ను వెంటనే తొలగించాలని మున్సిపల్ కౌన్సిలర్ అజయ్‌సారథిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిలయన్స్ టవర్ వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. టవర్‌పై పక్షులు గ్రుడ్లు పెట్టి మలమూత్ర విసర్జన చేయడంతో వాటి నుండి వచ్చే దుర్వాసనతో ప్రజలు అనారోగాల భారిన పడుతున్నారన్నారు. స్పందించిన కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారితో వచ్చి పరిశీలించి కాలనీవాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కాలనీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, తిరుమలేష్, గోపాల్, ప్రసాద్, ప్రశాంత్, సూర్యప్రకాష్, రాజేంద్రప్రసాద్, వీరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ప్రజలకు మంచి వైద్యం అందించాలి.. ప్రజా వైద్యశాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోరం



**ఇల్లెందు, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని ప్రజలకు మంచి వైద్యం అందించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా వైద్యశాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఏజెన్సీ ప్రాంతంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఇంత పెద్ద ప్రైవేటు ఆసుపత్రిని ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో అన్ని రకాల సదుపాయాలు కల్పించడంతోపాటు 24గంటలు అత్యవసర సేవలు అందుబాటులో ఉండటం హర్షించదగినదని తెలిపారు. ఉన్నత చదువులు చదివి ఏజెన్సీ ప్రాంతంలో వైద్యం అందించాలని ముందుకు రావడం పట్ల డాక్టర్లకు అభినందనలు తెలిపారు. ఈ ప్రాంతంలోని ప్రజలకు అత్యవసర వైద్యం కావాలంటే కొత్తగూడెం, ఖమ్మం, మహబుబాబాద్, వరంగల్ లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యానికి గురై కొంచెం ఆలస్యమైన ప్రజల ప్రాణాలమీదకు వచ్చిన అనేక సందర్భాలున్నాయని గుర్తు చేశారు. కానీ ఇక్కడ ఏర్పాటు చేసిన ఆసుపత్రితో ప్రజలకు కొంత భరోసా లభించినట్లైందని సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడకు వచ్చె పేద ప్రజల పట్ల కొంత సానుభూతితో వ్యవహరించి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డిఎస్‌పి చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ అనసూయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియేల్, మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, చిట్టిబాబు, ధనుంజయ్, వివిధ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## సింగరేణి గ్రౌండ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే కనకయ్య



**ఇల్లెందు, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 12వ, తేదిన పురపాలక సంఘం ఆధ్వర్యంలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లకు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం జెకె కాలనీలోని సింగరేణి స్కూల్ గ్రౌండ్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలను ప్రతి ఏడాదిలాగా ఘనంగా జరిపేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉత్సవాలకు వచ్చె ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అమ్మవారి విగ్రహాల రాక సందర్భంగా ఎలాంటి ఆటంకాలు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ జానీపాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డ డానియేలు, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాసరావు, తాటి భిక్షం, జాఫర్, ఈశ్వర్, గందె సదానందం, ప్రసన్న, ప్రసాద్, రమేష్ తదితరులున్నారు.

## - సమాజంలో నేర ప్రవృత్తిని కట్టడి చేయాలి
## - ప్రజల ధనమాన ప్రాణాలే లక్ష్యం
### - డయల్ యువర్ పై అవగాహన
### - అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే
### - జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్

*క్రైమ్ ఖమ్మం అక్టోబర్ 05, ప్రభాతవార్త :*



సమాజంలో నేర ప్రవృత్తికి ఏర్పాడిన డయల్‌యువర్ 100 లక్ష్యంగా వినియోగించుకోవాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సూచించారు. నగరంలోని పోలీస్ కమీషనరేట్ కార్యాలయం నుంచి ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రోజు రోజుకు పెరిగిపోతున్న నేర ప్రవృత్తి నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పోలీస్ సహకారం పొందాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్లో ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కొనసాగిస్తూ ప్రజల్ని చైతన్య పరచాలని వివరించారు. సామాన్య ప్రజలు నేరుగా పోలీసు స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేసుకొని న్యాయం పొందాలని పేర్కొన్నారు. ప్రజల ధన మాన ప్రాణాల రక్షణ ధ్యేయంగా ఏర్పాటైన డయల్ 100 రోజువారీగా 24 గంటల్లో పోలీస్ సహాయం పొందవచ్చని తెలిపారు. ప్రజల్లో చాలామందికి అవగాహన లేకపోవడం వల్ల ఫేక్ కాల్స్ చేస్తున్నవారు అలా సమయాన్ని కూడా చేయవద్దని అన్నారు. కొంతమంది వ్యక్తులు తెలిసి తెలియక ఫోన్ కాల్స్ విషయాల్లో చేస్తున్న పొరపాట్లు సరిదిద్దుకోవాలని కోరారు. డయల్ యువర్ 100కు సెప్టెంబర్ నెలలో 5511 కాల్స్ వచ్చిన వాటిలో 81 మందిపై కేసును నమోదు చేశామన్నారు. మహిళల వేధింపుల కింద 2, దొంగతనాలు 9 సాధారణ ఘటనలు 26, రోడ్డు ప్రమాదాలు 11, అనుమానాస్పద మరణాలు 10, ఇతర కేసులు 23 చొప్పున నమోదు చేసిన వాటి పురోగతిని కమీషనర్ ప్రకటించారు.

## మృత్యుకాండను తలపిస్తున్న చత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్

### - 36 మందిని కాల్చి చంపడం దుర్మార్గ చర్య
### - కేంద్ర హోంమంత్రి హాయాంలో 188 మంది పైగా మృతి
### - మూకుమ్మడి హత్యాకాండ చట్టప్రకారం వ్యతిరేకం
### - సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు

*క్రైం ఖమ్మం అక్టోబర్ 05, ప్రభాతవార్త :*



చత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్ మృత్యుకాండని తలపిస్తుందని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు శనివారం తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పత్రికలకు విడుదల చేసిన వివరాలు ఇలా ఉన్నాయి. పథకం ప్రకారం 36 మందిని కాల్చి చంపడం దుర్మార్గ చర్య అని తీవ్రంగా గర్హించారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో కేంద్ర పోలీస్ బలగాలు మావోయిస్టు పార్టీ వారిని కాల్చి చంపడాన్ని అవివేకమన్నారు. నారాయణపూర్, దంతెవాడ సరిహద్దు నేందురు తులతులి అడవుల్లో మావోయిస్టు సమాచారం అయినట్లు తెలుసుకుని పోలీసు బలగాలు కూంబింగ్ చేసి ఎన్‌కౌంటర్ పేరిట ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రకటించిన విధంగా ఖగార్ ఆపరేషన్ ఎన్‌కౌంటర్‌గా స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో 180 మంది పైగా మృత్యు వాత పడి మృతిచెందారని విమర్శించారు. చట్ట ప్రకారం అరెస్టు చేయడానికి బదులు విచారణ పేరుతో చంపివేయడం చట్ట వ్యతిరేక రాజ్యాంగ వ్యతిరేక చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఈ విధానాన్ని మానుకోవాలని ప్రభుత్వానికి స్పష్టం చేస్తున్నామని చట్ట వ్యతిరేక చర్యలకు చట్ట ప్రకారం శిక్షించాలి తప్ప ఇలా రాజ్యం అధికారం ఉందని మూకుమ్మడి హత్యాకాండకు పూనుకోవడం దుర్మార్గమైన చర్యఅని రంగారావు తీవ్రంగా గర్హించారు.

## కొర్సా ఎర్రబుచ్చమ్మకు నివాళులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

అంజిపాక గ్రామానికి చెందిన కొర్సా ఎర్రబుచ్చమ్మ (80) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. మాజీ జడ్పీటీసీ, సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొర్సా చిలకమ్మ తల్లి అయిన ఎర్రబుచ్చమ్మ మృతదేహాన్ని సీపీయం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య శనివారం అంజిపాక గ్రామంలో సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ కుటుంబసభ్యులకు సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జే.రమేష్, యలమంచి రవికుమార్, యం.బీ.నర్సా రెడ్డి, కారం పుల్లయ్య, అన్నవరపు సత్యనారాయణ, గడ్డం స్వామి, యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సరియం కోటేశ్వరరావు, సరియం రాజమ్మ, యలమంచి శ్రీనుబాబు, బొల్లి సూర్యచంద్రరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు
## మూల మంత్ర సహిత చండీహోమం

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 05 ప్రభాతవార్త:*



49వ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు శనివారం భక్తులకు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనమించ్చారు. ఉత్సవాలలో భాగంగా దేవాలయంలో సాయంత్రం మూల మంత్ర సహిత చండీహోమాన్ని నిర్వహించారు. అదే విధంగా అమ్మవారు అన్నపూర్ణదేవి అవతారంలో దర్శనమివ్వడంతో వడి బియ్యం పోసే కార్యక్రమం జరిపారు. వీటితో పాటు లలిత పారాయణం, భూదేవి శ్రీదేవి సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణంను కన్నులు పండువగా జరిపారు. వీటితో పాటు పలు మండపాల్లో అమ్మవార్లు పలు రూపాల్లో అమ్మవార్లు భక్తులకు దర్శనమివ్వగా ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. సాయంత్రం బతుకమ్మ ఆట పాటలతో మహిళలు అలరించారు.

## ఏలూరు ఎంపిని కలిసిన పామాయిల్ గ్రోవర్స్ సొసైటీ రైతులు



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట జోన్ పామాయిల్ గ్రోవర్స్ సొసైటీ రైతులు శనివారం ఏలూరు ఎంపి పుట్టా మహేష్ యాదవ్‌ను కలిసారు. ఈమేరకు పామాయిల్ రైతులు ఏర్పాటు చేసుకున్న ఎఫ్‌పిఓ ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. పామయిల్ దిగుమతులపూ 20శాతం సుంకం విధించి దేశీయ పామాయిల్ రైతులకు మంచి ధర దక్కడానికి కృషి చేసిన నందుకు ఆయను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రోవర్స్ ప్రెసిడెంట్ తుంబూరు మహేశ్వరెడ్డి, కొక్కెరపాటి పుల్లయ్య, రాంబాబు, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు ఇకపై 2.10లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరపాలి

### - రోజుకు 15లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించాలి
### - సింగరేణి సిఅండ్‌ఎండి ఎన్.బలరాం నాయక్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

వర్షాలు తగ్గు ముఖం పట్టిన నేపథ్యంలో సింగరేణి నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం ఇక నుంచి రోజుకు కనీసం 2.10లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా జరపాలని సింగరేణి సిఅండ్‌ఎండి ఎన్.బలరాం ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ఆయన హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి అన్ని ఏరియాల జిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, రవాణాపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్‌ను తొలగించాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ఓసిపిల్లో ఇంకా పెద్ద ఎత్తున నిలువ ఉన్న నీటిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, అవసరమైతే అదనపు పంపులు వినియోగించాలని ఆదేశించారు. తద్వారా నిర్దేశిత ఓబి తొలగింపు, బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. అన్ని ఏరియాల జిఎంలు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, జి.వెంకటేశ్వ రెడ్డి, జిఎం కో ఆర్డినేషన్ ఎస్‌డిఎం సుభానీ, జిఎం మార్కెటింగ్ రవి ప్రసాద్, జిఎం సిపిపి పి.రవి కుమార్, అన్ని ఏరియాల జిఎంలు, వివిధ విభాగాల కార్పొరేట్ జిఎంలు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

నరేష్ రెడ్డి మృతికి సంతాపం తెలిపిన కాంగ్రెస్ నాయకులు

దమ్మపేట, ఏజెన్సీ, అక్టోబర్, 5, ప్రభాతవార్త ;కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేషన రెడ్డి మృతికి దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామాచంద్రప్రసాద్ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ నరేష్ రెడ్డితో అశ్వారావుపేట నియోజకవర్గనికి విడదియలేని అనుబంధం ఉందని, ఆయన మృతిని జీర్ణించుకోలేక పోతున్నమని అవేదన వ్యక్తం చేశారు. కంగ్రెస్ పార్టీ పెద్ద దిక్కుగా పెద ప్రజల కష్టసుఖాల్లో తాను ఉన్ననంటూ ఆదుకునే మంచి నేతగా ప్రజల గుండెల్లో చోటు సంపాదించుకున్నారని అటువంటి నయకుని మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తాం చేస్తు నరేష్ రెడ్డి మృతికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి సోయం ప్రసాద్, కె. వి. సత్యనారాయణ, రావు గంగాధరరావు, కొయ్యల అచ్యుతరావు, చినశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, యర్ర వసంతం, పర్వతనేని ప్రసాద్, సాయిలనర్సీ, గోపి శాస్త్రి, దొడ్డ బాస్కర్, ముళ్ళపూడి వెకటేశ్వరావు ఆధికారులు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగంపై అవగాహన



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త:*

వ్యవసాయ రంగంలో డ్రోన్‌ల వినియోగంపై స్థానిక వ్యవసాయ కళాశాల విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా



కళాశాల ఇంచార్జి డీన్ డాక్టర్ ఐవిఎస్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో కూడా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇద్దరు వ్యక్తులు చేసే పని డ్రోన్ సహాయంతో అరగంటలోనే పూర్తిచేయొచ్చన్నారు. వ్యవసాయ పనులు సులభతరం చేయడంతో పాటు సకాలంలో పనులు పూర్తి చేయడంలో డ్రోన్ సాంకేతికత ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ గోపాలకృష్ణమూర్తి, భద్ర్దారి డ్రోన్స్ ఇంచార్జి సాయి కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీపీయం పార్టీ సానుభూతిపరుడు మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

బట్టిగూడెం గ్రామానికి చెందిన సీపీయం పార్టీ సానుభూతిపరుడు కొర్సా శ్రీరాములు అనారోగ్యంతో మృతిచెందాడు. మృతదేహాన్ని సీపీయం పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సీపీయం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెవిటి, మూగ పిల్లలకు వైద్య శిబిరం

సత్తుపల్లి, అక్టోబర్ 05, (ప్రభాతవార్త):
చెవుడు, మూగ పిల్లలకు సమస్యలతో బాధ పడుతున్న చిన్నారి పిల్లలకు లయన్స్ క్లబ్ ఆఫ్ సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో హైదరాబాదు కిమ్స్ ఆస్పత్రి వారి సహకారంతో రూ. 10 లక్షల విలువగల ఆపరేషన్‌ను చేసి పిల్లలకు ఆ సమస్య నుండి విముక్తి కలిగించడానికి ఆదివారం ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు లయన్స్ క్లబ్ బాధ్యులు ధార కృష్ణారావు, పెనుగొండ రమేష్; దాసరి ఉమా మహేశ్వరరెడ్డి, జి. రవిలు పత్రికలకు తెలిపారు. సత్తుపల్లి కిరాణా మర్చెంట్ కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుండి జరిగే ఈ వైద్య శిబిరానికి పట్టణంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు మూగ, చెవుడు వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ఈ సమస్య నుండి విముక్తి కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరుతున్నారు. ఐదేళ్ల వయస్సుగల పిల్లలు పెద్ద శబ్దాలకు స్పందించడం లేదా, మరియు వినికిడి యంత్రం ద్వారా పూర్తిలబ్ధి పొందని వారు, రెండు చెవిలలో తీవ్ర వినికిడి లోపం వున్నట్లు గుర్తించి ఆధునిక చికిత్స విధానంపై అవగాహన లేనివారికి, పిల్లలు వయస్సుకు తగిన విధంగా మాట్లాడటం లేదా, తదితర సమస్యలతో కూడినటువంటి వారు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఉచిత మూగ, చెవుడు, ఆపరేషన్ చేయించుకునే వారు పేరు, ఫోన్ నెంబర్ నమోదు చేయించుకోవాలనివారు కోరుతున్నారు.

### సింగరేణిలో ఘనంగా శరన్నవరాత్రుల ఉత్సవాలు

### ప్రత్యేక పూజలు చేసిన ఐఎన్‌టియుసి నేతలు



సత్తుపల్లి, అక్టోబర్ 05, (ప్రభాతవార్త):
సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపెన్ కాస్టు ప్రాజెక్టులో దసరా సందర్భంగా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్,ఐఎన్‌టియుసి నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా సింగరేణి కార్యాలయం మరియు ఉద్యోగులు, కార్మికులకు ఉండాలని రజాక్ మరియు ఆ సంఘం నేతలు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి నాయకులు అల్‌బర్ట్, ఏరియా నాయకులు తీగలక్రాంతి కుమార్, నాగేశ్వరరావు, రామారావు (పిట్ సెక్రటరీ జేవీఆర్ ఓసి), బాలాజీ ఫిట్ సెక్రటరీ (కిస్టారం ఓసీ), నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ (జేవీఆర్ సిహెచ్‌పి), ఆ సంఘం నాయకులు కోటి, ఐబి రెడ్డి, విప్లవ్ రెడ్డి, సమ్మయ్య, భీముడు, కిరణ్, సుదర్శన్, హరికుమార్, రాము, యోసఫ్, పాషా,రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్‌లో అక్షర గోల్డ్ డైమండ్స్ ట్రేడింగ్ సెంటర్, కేకే కాపిటల్ ఇన్వెస్ట్మెంట్స్

గోదావరిఖని, (ప్రభాతవార్త):
దుబాయ్‌లోని డైర క్రోణిక్‌లో గల ఇత్ర స్ట్రీట్ శేరిన ప్లాజాలోని లిసింగ్ సెంటర్‌లో గోదావరిఖనికి చెందిన యువ వ్యాపార వేత్త కోట కుమార్ ఏర్పాటు చేసిన అక్షర గోల్డ్ డైమండ్స్ ట్రేడింగ్ సెంటర్, కేకే కాపిటల్ ఇన్వెస్ట్మెంట్స్ కార్యాలయాలను ప్రభుత్వ ప్రోటోకాల్ చైర్మన్ హర్కార వేణుగోపాల్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పని చేస్తే చాలని, అదే మిమ్మల్ని అందలం ఎక్కిస్తుందని, చిన్నప్పటి నుంచి సామెతలు, సలహాలు చెప్పే వారు కానీ, అది నిజంగా జరుగుతుందో లేదో కానీ అది నిజం అని నిరూపించిన గోదావరిఖని ప్రాంత యువకుడు కోట కుమార్ అని అన్నారు. సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంత వాసి, కార్మికుని బిడ్డ, పేద, మధ్య తరగతి కుటుంబంలో పుట్టి ఎలాంటి ఆస్తులు, అంతస్తులు, రాజకీయ వారసత్వం లేకున్న, కష్టపడి చదువుకొని కష్టాన్ని నమ్ముకొని తన తెలివి తేటలతో ముందుగా విద్య రంగంలో అడుగు పెట్టి మరోవైపు చిన్నగా రియల్ ఎస్టేట్ ప్రారంభించి, అష్ట కష్టాలు పడుతూ అవమానాలను, ఆకలిని ఏమాత్రం లెక్క చేయకుండా కేవలం తన కష్టాన్ని నమ్ముకొని తను అనుకున్న ఉన్నత శిఖరాలను ఎదిగిన గొప్ప వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి కోట కుమార్ అని పేర్కొనా న్నరు.

## రాగూర్ విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబరాలు



వైరా, అక్టోబర్05,(ప్రభాతవార్త):
స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ



ప్రకృతి పండుగ అని, కుల, మత, వర్గ తారతమ్యాలు లేకుండా అందరూ జరుపుకునే పండుగని బతుకమ్మ పండుగని దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని తెలుగు ఆడబిడ్డలు వేడుకుప పండుగని కొనియాడారు. అనంతరం విద్యార్థినిలు రంగురంగుల పూలతో బతుకమ్మనే పేర్చి వాటి చుట్టూ నృత్యాలతో బతుకమ్మల పాటలు పాడుతూ అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడినడ సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్, అధ్యాపకులు నాగలక్ష్మి, చైతన్య, స్పందన, ధనమ్మ, లత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, మజీద్, వేణు, రాము తదితరులు పాల్గొన్నారు.

## వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

వైరా, అక్టోబర్05,(ప్రభాతవార్త):



స్థానిక వాణి వివేకానంద విద్యాలయం నందు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళ టీచర్ అందరూ అనేక రకాల పువ్వులతో బతుకమ్మను తయారు చేశారు. పాఠశాలలో చదువుతున్న ఆడపిల్లలు, వారి తల్లిదండ్రులు కూడా తారక బతుకమ్మను తయారు చేసి స్కూల్‌కి తీసుకొని వచ్చారు. అనేక రకాల పాఠశాల కోలాటాలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన రాష్ట్ర పండుగ అని తెలియజేశారు. సంప్రదాయం ప్రత్యేక అన్యక ఆడబిడ్డలతో ఊపిరితో వేడుకలు చాలా అమృతమైన వారి తయారు చేసిన అనంతరం టెంపుల్ సంస్థ వారు బతుకమ్మ ఆడిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ జనార్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.






### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## అభయమొసగే అన్నపూర్ణాదేవి





వైరా, అక్టోబర్05,(ప్రభాతవార్త):
వైరాలోని జై దుర్గాభవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎండివో ఆఫీస్ దగ్గర దుర్గామాత అమ్మవారిని ప్రతిష్ఠించారు. తొలిరోజు బాలాత్రిపుర సుందరిదేవి, శ్రీగాయత్రిదేవి శనివారం అశ్వీజ శుద్ధ తదియనాడు శ్రీఅన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రతిరోజు అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అభయమిచ్చే శ్రీఅన్నపూర్ణాదేవి భక్తులు భక్తిశ్రద్ధలతో కొలిచి తీర్థప్రసాదాలు స్వీకరించారు. జై దుర్గా భవాని ఉతసవ కమిటీ ఆధ్వర్యంలో పెరుగు వరకృష్ణప్రసాద్ సహకారంతో పెరుగు గోపాల నర్సింహారావు, రమాదేవి దంపతులు దుర్గామాత విగ్రహాన్ని అందించారు. గాయత్రిదేవి, శ్రీదేవి దంపతులు పీఠల మీద కూర్చొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మిరియాల శ్రీనివాసరావు, బానోతు విజయకుమార్, షేక్ అన్వర్, పసుపులేటి తిరుపతమ్మ, శ్రీపాలిశెట్టి తిరుపతమ్మ, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



వైరా, అక్టోబర్05,(ప్రభాతవార్త):
వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ మూడో సంవత్సరం చదువుతున్న మియాపురపు భవితకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా హంగర్ రిలీఫ్ కమిటీ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు పుట్టినరోజు పురస్కరించుకొని రూ.10వేలను శనివారం ఎంజాక్ టవర్‌నందు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ఆధ్వర్యంలో అందించారు. అనంతరం సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, వనమా విశ్వేశ్వరరావు, కొమిరిశెట్టి శ్రీధర్, చెరుకూరు శ్రీనివాసరావు, హనుమాయమ్మ, కాపా గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

### అందరి అభిమానం చురుగొన్న మహానేత వెంకటస్వామి

గోదావరిఖని, (ప్రభాతవార్త):
అందరి అభిమానం చురుగొన్న మహానేత మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ గడ్డం వెంకటస్వామి అని సింగరేణి ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 జీఎం కార్యాలయంలో వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 జీఎం డి.లలిత్ కుమార్ హాజరై వెంకటస్వామి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, 7 సార్లు ఎంపీగా, మూడు సార్లు యూనియన్ మినిస్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన గొప్ప వ్యక్తి వెంకటస్వామి అని కొనియాడారు.

# అడవిలో జగన్నాధపురం వాసి మృతి

*తల్లాడ, అక్టోబర్ 04, ప్రభాతవార్త*



బిల్లుపాడు రెవెన్యూ పరిధిలోని జగన్నాథపురంకు చెందిన ఓ వ్యక్తి అడవిలో శవమై కనిపించాడు. జగన్నాథపురం గ్రామానికి చెందిన కోడూరి మల్లిఖార్జున్ (50) గత కొంత కాలం నుండి ఖమ్మంలో నివాశముంటున్నాడు. ఇటీవల కుటుంబ కలహాల నేపథ్యంలో అడవిలో కలపకు వెళ్ళి మద్యం మత్తులో ఉండగా గుండెపోటు వచ్చి మృతిచెందాడని గ్రామస్థులు తెలిపారు. మద్యం మత్తులో ఉండి కూడా అడవిలో కలపకు వెళ్ళి మృతిచెందడం చర్చనీయాంశంగా మారింది.

# అయ్యప్ప భక్త బృందానికి రూ. 50 వేల విరాళం



*కల్లూరు, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో జరుగు కల్లూరు అయ్యప్ప అన్నదానానికి స్వాములు భిక్షాటన చేయడానికి టేబుళ్ళ నిమిత్తం కల్లూరు కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్‌కుమార్ ద్వారా కల్లూరు అయ్యప్ప భక్త బృందానికి రూ. 50 వేల విరాళాన్ని ప్రముఖ వ్యాపారవేత్త జాబిశెట్టి శ్రీను అయ్యప్పస్వాములకు విరాళం ప్రకటించారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులుఅయ్యప్పస్వామి వారి కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఉంచాలంటూ వేడుకున్నారు.

# దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



*సత్తుపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోని శ్రీ వాణి బాలికల జూనియర్ కళాశాలలో ద సరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రుల ఉత్స వాల్లో భాగంగా శనివారం ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రన్సిపల్ పాల ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థునులకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదివి పాఠశాల మరియు తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని, ఈ సందర్భంగా విద్యార్థులను ఎమ్మెల్యే కోరారు. అనంతరం కళాశాల యాజమాన్యం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్స వాల్లో ఎమ్మెల్యే పాల్గొని మహిలతో ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమన్యం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఎండిని కలిసిన ఎస్టి వెల్ఫేర్ నాయకులు

*సత్తుపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త:*



రాష్ట్ర సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా సత్తుపల్లి వచ్చిన బలరామ్ నాయక్‌ను ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాధ పూర్వకంగా కలిశారు. సింగరేణి గెస్ట్‌హౌస్‌లో ఆ సంఘం నాయకులు ధార భీమయ్య, తిరుమలరావు, రవి, వీరభద్రు తదితరులు కలిసి సిఎండి బలరామ్ నాయక్‌కు మొక్కను అందించారు.

# సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు





*కల్లూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త*

దసరా పండుగను పురస్కరించుకుని పట్టణ పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్డులో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్స వాల్లో భాగంగా శనివారం అమ్మవారు సరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం గాన అమృతం తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి రోజు రాత్రి మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ పాటలతో, కోలాట నృత్య ప్రదర్శనలతో బతుకమ్మ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు.

# బాల భారతిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



*తల్లాడ, అక్టోబర్ 05, ప్రభాతవార్త*

స్థానిక బాల భారతి విద్యాలయం, కెఎస్ఎం జూనియర్ కళాశాల విద్యార్థులచే తయారుచేయబడిన బతుకమ్మతో శనివారం బతుకమ్మ ఆటా పాట కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే ఆటపాటల ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకోగా విద్యార్థులు తయారుచేసిన అతి పెద్ద బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా విద్యా సంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ విద్యార్థులకు, తల్లిదండ్రులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లాడలో బిజేపి సభ్యత్వ నమోదు



*తల్లాడ, అక్టోబర్ 05, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం ఖమ్మం భాజపా పార్లమెంటరీ అభ్యర్థి తాండ్ర వినోదరావు ప్రారంభించారు. మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు గాదె కృష్ణారావు, తమ్మిశెట్టి కృష్ణ, తొండపు మధు, రాయల రమేష్, పెరిక కిరణ్, ఎల్లంకి సుధాకర్, చల్లా నరేష్, నాగాచారి, కె. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణలో అమ్మవారు

*తల్లాడ, అక్టోబర్ 04, ప్రభాతవార్త*

దేవి శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా తల్లాడలో శ్రీ కోట మైసమ్మ తల్లి దేవాలయంలో మూడవ రోజు సందర్భంగా శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రహ్మర్షి కంచాల సతీష్ శర్మ అయ్యగారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

# ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన వనజీవి రామయ్య



*పెనుబల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త*

వనజీవి రామయ్య శనివారం మండల కేంద్రమైన పెనుబల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వన్యప్రాణి సంరక్షణ అనే అంశం మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్క ప్రాణం పోతే నా ప్రాణం పోయినట్టే అని నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ సంరక్షణ అధికారులతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ యూసుఫ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రత్నాకర్, ప్రవీణ్, తిరుమలయ్య, భాస్కరరావు, శేషగిరిరావు, నాగేశ్వరరావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లయ్య బంజర్‌లో బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమం





*కల్లూరు, అక్టోబర్ 05, ప్రభాతవార్త*

కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ గ్రామంలో బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజేపి పార్లమెంట్ అభ్యర్థిగా గతంలో పోటీ చేసిన తాండ్ర వినోదరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు మండలంలో సుమారు పదివేల సభ్యత్వ నమోదు నిర్వహించాలని, ఇప్పటికి 6 వేలు పూర్తైనట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించచన సంక్షేమ పథకాలను ప్రజలకు ఓటర్లకు వివరించడం, కరోనా వచ్చిన కాలం నుండి నేటి వరకు ఉచిత బియ్యం పంపిణీ చేయడం, విశ్వకర్మ పథకం పెట్టి ప్రజలకు ఉపాధి కల్పించడం, నిరుద్యోగులకు అవకాశం కల్పించడం, ఆయుష్మాన్ భవ పథకం ద్వారా ప్రజలకు రూ. 10 లక్షల వరకు ఆరోగ్యభీమా కల్పించడం, సెంట్రల్ పోస్టల్ నుండి ఇద్దరు ఆడపిల్లల పథకం, రామ మందిర నిర్మాణం లాంటి కార్యక్రమాలు బిజేపి ప్రభుత్వం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ కమిటి సభ్యులు నంబూరి రామలింగేశ్వరరావు, గ్రామ కమిటి అధ్యక్షులు బుర్రి వెంకట రామారావు, పసుపులేటి సుబ్బారావు, వాసిని కిషోర్, వంగల శ్రీను, కురివెళ్ళ కృష్ణమాచారి, నీలం అంజయ్య, రంగు రవి, తాడు లక్ష్మయ్య, నున్నా నరసయ్య, గంగవరపు రమేష్, అబ్బూరు సత్యనారాయణ, మాడిశెట్టి లక్ష్మణరావు, గంగవరపు లక్ష్మణరావు, గుండ్ల తిరపయ్య, దొడ్డా నాగరాజు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటా సర్వే

## పాల్గొన్న డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్

కామేపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీలో వారం రోజుల పాటు ఇంటింటా సర్వే నిర్వహించారు.సర్వే కార్యక్రమంలో అర్హులై ఉండి రేషన్ కార్డు లేని వారిని, పెన్షన్ రాని వారిని, ఇల్లు లేని వారిని గ్రామంలో వివిధ రకాల సమస్యలను గుర్తించడం జరిగింది. శనివారం మేకల మల్లిబాబు యాదవ్ స్వయంగా



పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 2006లో ఇలాంటి ఇందిరమ్మ సర్వే కార్యక్రమాన్ని చేపట్టి గ్రామంలోని లబ్దిదారులను గుర్తించి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నాటి సుజాతనగర్ ఎమ్మెల్యే కీర్తిశేషులు రాంరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారి సహకారంతో గ్రామంలోనే కాకుండా కామేపల్లి మండల వ్యాప్తంగా రాజకీయాలకు అతీతంగా వందలాది



మందికి పెన్షన్లు,రేషన్ కార్డులు, ఇండ్లు మంజూరు చేయించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 10సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి రేషన్ కార్డు, పెన్షన్, కొత్త ఇల్లు మంజూరు కాలేదని, 10సంవత్సరాల పాటు జిల్లాలోనే అతి పెద్ద ఆదాయ వనరులు ఉన్న కొమ్మినేపల్లి పంచాయితీలో నిధులను అధికారులు దుర్వినియోగపరిచారని, కామేపల్లి మండలంలో కాస్తో... కూస్తో... అభివృద్ధి అయిందంటే అది కేవలం ఎమ్మెల్యే కోరం కనకయ్య వల్లనే సాధ్యపడిందని, మళ్ళీ ఇప్పుడు చేపట్టిన సర్వే నివేదికను ప్రస్తుత ఎమ్మెల్యే కోరం కనకయ్య,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు నివేదించడం జరుగుతుందని సమస్యల్ని పరిష్కరించడానికి ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు.కేవలం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి పేదలకు న్యాయం జరుగుతుందని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గాని 2004 ముందు ఉన్న ప్రభుత్వంలో గాని ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు.సర్వే ను పకడ్బందీగా నిర్వహించిన సర్వే టీంను అభినందించారు.ఈ సందర్భంగా లబ్దిదారులను సర్వే గురించి ప్రశ్నించగా సర్వే చాలా బాగుందని, ఇన్నాళ్ళు మేము ధరఖాస్తులు చేసుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని, మా స

మస్యల్ని ఇంటింటికి వచ్చి తెలుసుకొని గతంలో కూడా పరిష్కరించడం జరిగిందని, తప్పక మాకు ఈ సర్వే ద్వారా న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, గుగులోతు రవి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ఎహెచ్పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు నాయక్, కొమ్మినేపల్లి



మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లిఖార్జునరావు, బానోత్ నర్సింహానాయక్, మేకల మహేష్‌బాబు, బద్దల శేఖర్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల నాగేశ్వరరావు, బద్దల వీరబాబు, ఉబ్బని నాగార్జున, తిమ్మట్ల అనిల్‌కుమార్, ఉబ్బని ఉపేందర్, వల్లపు ప్రతాప్ కుమార్, భూక్యా శ్రావణ్ కుమార్, బండి నాగరాజు, బండి పుల్లయ్య, మేకల లక్ష్మీనారాయణ, రాయల నాగశంకర్, బాధావత్ నాగరాజు, దేరంగుల తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం

కామేపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త: కామేపల్లి మండలం కొత్తలింగాలలో గ్రామీణ పేదల సంఘం మద్దులపల్లి ప్రాంతీయ శాఖ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశంను ప్రాంతీయ కమిటీ సభ్యులు నరాటి చంద్రమోహన్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పడిగ యర్రయ్య పాల్గొని మాట్లాడుతూ... ఈ వ్యవస్థలో విప్లవ ప్రజా ఉద్యమాల ద్వారా మాత్రమే ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం అవుతాయని, భూస్వామ్య విధానం రద్దు దున్నేవానికి భూమి సాధించడం కోసం వ్యవసాయక విప్లవం ద్వారానే ఉద్యమాలు నిర్మించాలని, సంఘంలోని ప్రతి కార్యకర్త ఆత్మ పరిశీలన చేసుకొని, ప్రజలందరిని సమస్యలపై



పోరాట దిశగా ప్రజాయుద్ధ పంథాలో పాల్గొని భారత విప్లవం కోసం కృషి చేసే విధానాన్ని పేదలలో బలంగా నాటాలని కోరారు.ఎన్నో సాహిత్యాలు, సైద్ధాంతిక పరమైన విషయాలు మ నకు అందించిన గొప్ప సిద్ధాంతకర్త దేవులపల్లి వెంకటేశ్వరరావు మార్గం సమసమాజ నిర్మాణాన్ని భారతదేశానికే విప్లవ బాటలు చూపిన మహోన్నతమైన వ్యక్తులు డి వి టి యన్ లు అని అన్నారు.ఈ కార్యక్రమంలో యుసిసిఆర్ఐ



(ఎంఎల్) పార్టీ రాష్ట్ర నాయకులు పోలెబోయిన ముత్తయ్య, గ్రామీణ పేదల సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లీ రామచంద్రయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యులు కల్లీ యర్రబాబు, గ్రామీణ పేదల సంఘం ప్రాంతీయ శాఖ కార్యదర్శి రేగళ్ల ముత్తయ్య, నవోదయ కళాకారులు విప్లవ గేయాలు ఆలపించారు.ఈ సమావేశంలో కార్యకర్తలు విరివిగా పాల్గొని విజయవంతం చేశారు.

# అమరుల త్యాగాలను మరువలేము

## - ఆర్టీసీ అమరులకు ఘన నివాళులు

మధిర అక్టోబర్ 05, ప్రభాతవార్త : ఆర్టీసీ సంస్థను కాపాడుకోవడంతోపాటు కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ గత ప్రభుత్వం కాలంలో నిర్వహించిన సమ్మె కాలంలో అమరులైన వారికి నివాళులర్పించారు. ఆర్టీసీ ఎంప్లాయిలస్ యూనియన్ (ఈయు) స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (యస్‌డబ్ల్యూయఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 2019 అక్టోబర్ 5న ప్రారంభమై 55 రోజులు అనేక నిరసన కార్యక్రమాలతో సుదీర్ఘంగా సాగిన సమ్మెలో



ఎందరో ఆర్టీసీ కార్మికులు అసువులు బాసారన్నారు. ఆర్టీసీ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా అక్టోబర్ 5న ఆర్టీసీ కార్మికుల సంస్మరణ దినంగా పాటించడం జరుగుతున్నదని అన్నారు. వారి త్యాగాల ఫలితంగా ఆర్టీసీ సంస్థను ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేయడంతో పాటు కార్మికులకు ఉద్యోగ భద్రతను కల్పిస్తామని హామీ ఇచ్చిందని వారి త్యాగాలు ఎప్పుడు మర్చిపోలేము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈయు, యస్‌డబ్ల్యూయఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.అరుణకుమారి,టిసీయస్ రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి నాగుల్‌మీరా, నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, కె.విష్ణువర్ధన్‌రావు, జె.వి.కె.రావు, ఆర్‌యస్.రావు, యస్‌డబ్ల్యూయఫ్ నాయకుల కెవి.రెడ్డి, పిజె.రావు, నాగరాజు, ఇస్మాయిల్, కిశోర్‌కుమార్, బండి శ్రీను తదితరులు పాల్గొని ఆర్టీసీ అమరులకు ఘన నివాళులుఅర్పించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## రైతుల సంక్షేమం, మార్కెట్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తా

### -ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి

నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త: రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహకారంతో రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్



కార్యాలయం నందు స్థానిక పత్రికా విలేకరులతో వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, సబ్సిడీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన చెప్పారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధితో పాటు గోదాముల అభివృద్ధి కోసం పని చేస్తానని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతుల రుణమాఫీ చేసిందని ఆయన అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుపోయి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన చెప్పారు. నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పత్తి కొనుగోళ్ళు కేంద్ర ఏర్పాటు చేసే విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన చెప్పారు. వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ప్లాట్‌ఫామ్‌లు, గోడౌన్‌లలో రైతుల పంట ఉత్పత్తులను నిలువ చేసుకునేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చే విధంగా చర్యలు చేపడతామని ఆయన చెప్పారు. ఇది రైతు ప్రభుత్వమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రైతాంగం సంక్షేమం, అభివృద్ధి కోసం ఎల్లవేళ్ళలా కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంకు రైతులు ఎల్లప్పుడు అండగా ఉండాలని ఆయన కోరారు.

## కాటమయ్య రక్షక కిట్‌లు ఎంతో ఉపయోగపడతాయి

### -ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ కే.జగన్నాధరావు

నేలకొండపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త: గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్‌లు ఎంతో ఉపయోగపడుతుందని నేలకొండపల్లి ప్రొహిబిషన్,ఎక్సైజ్ సిఐ కే.జగన్నాధరావు వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి గ్రామం



నందు బిసి సంక్షేమశాఖ, ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖల ఆధ్వర్యంలో బోదులబండ, నేలకొండపల్లి, చెరువుమాధారం, పైనంపల్లి గ్రామాలకు చెందిన 130 మంది కల్లు గీతకార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల ఉపయోగం పై రాష్ట్ర ట్రయినింగ్ కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు శిక్షణ ఇచ్చారు. కల్లు గీత సమయ ంలో గీత కార్మికులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఈ కిట్లు ఉపయోగపడతాయని, దీని వలన ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చునని చెప్పారు. కాటమయ్య రక్షక కిట్‌ల పట్ల గీత కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో దాదాపు 90 మంది గీత కార్మికులు ఎంపికైనారు. వీరికి త్వరలో



కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమం దశల వారిగా ఉంటుందని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో బిసి సంక్షేమశాఖ అధికారి సౌజన్య, ఎక్సైజ్ సిబ్బంది శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, బలరాం, హరీష్, శ్రీలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నగరం పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం





### రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళిశా ఖమాత్యులు తుమ్మల నాగేశ్వరరావు

### దొర్నై కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కోటి రూపాయలు మంజూరు

### 58వ డివిజన్‌లో చేపట్టిన స్టార్మ్‌వాటర్ డ్రైన్, సిసిరోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**ఖమ్మం, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**
ఖమ్మం పట్టణం పరిశుభ్రంగా ఉంటేనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని, ఇది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళిశాఖ మాత్యు లు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రాపర్తినగర్ 58వ డివిజన్‌లో టియుఎఫ్ఐడిసి నిధులు రూ.కోటి 10లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు మం త్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ 58వ డివిజన్ పెద్ద డివిజన్ అని కొత్త కాలనీలు, ఇంటి నిర్మాణాలు వస్తున్న ందున అవసరమైన రోడ్డు, డ్రైన్,మొదలగు మౌళిక వసతులు కల్పించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. దొర్నై కాలనీలో మౌళిక వసతుల కల్పన కోసం కోటి రూపాయలు మంజూరు చేస్తున్నామని, వీటిని స్థానిక అవస రాలకు వినియోగించాలని మంత్రి సూచించారు. ప్రజలు బాగా ఇబ్బంది పడుతున్న ప్రాంతాల్లో ముందు పనులు చేయాలని మంత్రి ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు, మున్సిపల్ కమిషనర్‌లను ఆదేశించారు.

ప్రభుత్వం చేపట్టే పనులు పది కాలాల పాటు ఉండే విధంగా చూడాలని ప్రస్తుతం వేసే రోడ్లు, డ్రైయిన్లు నాణ్యతతో ఉండాలని, లెవెలింగ్ సరిగ్గా ఉండాలన్నారు. ప్రభుత్వం ఖర్చు చేస్తున్న డబ్బులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. ఖాళీ స్థలాల్లో మురికి నీరు వచ్చి, దోమలు, పందులు ఉండటం వల్ల జబ్బులు వస్తాయన్నారు. నగరంలోని ఖాళీ స్థలాల యాజమానులతో మాట్లాడి భూమి లెవెలింగ్ చేసి, నీరు నిల్వకుండా చూడాలని, అక్కడ చెత్త లేకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉందని ఖాళీ స్థలాల్లో మురికి తొలగించేందుకు ప్రత్యేక కార్యచరణ అమలు చేయాలని, సదరు స్థలం ఓనర్లతో శుభ్రం చేయించాలన్నారు. ప్రజలకు అసౌకర్యం కలిగి, ప్రజలు ఆశించినప్పుడు మాత్రమే రోడ్డు వెడల్పు పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఖమ్మం నగర అభివృద్ధికి పకడ్బందిగా చర్యలు తీసుకుంటామన్నారు.

నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ అభివృద్ధికి మారు పేరు తుమ్మల అని ఖమ్మంలో ఎక్కడ ఏం చేయాలో సంపూర్ణ అవగాహన ఉన్న నాయకులన్నారు. వంద మందికి ఉపయోగపడే పనులను మంత్రి తప్పనిసరిగా చేస్తారన్నారు. డ్రైయిన్ పనులపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, మిగిలిన రోడ్లు, డ్రైయిన్ పనులు చేపడతామని ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఖమ్మం పట్టణాన్ని పచ్చదనంగా, పరిశుభ్రంగా ప్రశాంతంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఖమ్మంనగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ టియూఎఫ్ఐడిసి క్రింద వచ్చిన రూ.100కోట్ల అభివృద్ధి నిధుల్లో 58వ డివిజన్ పనులకు రూ.కోటి 10లక్షలు మంజూరు అయ్యాయని, వర్క్ ఆర్డర్ ఇచ్చామని, 2రోజుల్లో పనులు ప్రారంభిస్తామని, 2నెలల కాల వ్యవదిలో నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేస్తామన్నారు.

58వ డివిజన్ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, 75శాతంరోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేశామని, పెండింగ్ రోడ్డు నిర్మాణ పనులు 80శాతం పైగా పెండింగ్ ఉన్న డ్రైయిన్ పనులు పూర్తి చేసేందుకు మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కమర్తపు మురళీ, ఖమ్మం అర్బన్ మండల తహశీల్దార్ సిహెచ్ స్వామి, ప్రజా ప్రతినిదులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జి.వి.మాల్ షాపింగ్ మాల్ ప్రారంభం








### షాపింగ్‌మాల్‌ను ప్రారంభించిన ప్రముఖ సినీ నటి కీర్తి సురేష్

### వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల

### ఖమ్మంలోనే అన్ని రకాల బ్రాండ్ వస్త్రాలు

### పదివేల మందికి ఉపాధి జి.వి.మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు

**ఖమ్మం,అక్టోబర్ 5, ప్రభాతవార్త:**
ఖమ్మంనగరంలోని అతిపెద్ద షాపింగ్ మాల్ అయిన జి.వి.మాల్‌ను ప్రముఖ సినీ నటి కీర్తిసురేష్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి తుమ్మలనాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సినీ నటి కీర్తిసురేష్ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వచ్చిన ప్రేక్షకులతో ఫొటోస్ దిగుతూ సందడి చేశారు. పలు రకాల పట్టు చీరలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం గడ్డ మీద పుట్టి వ్యాపార లాభాపేక్ష లేకుండా ప్రజలకు సేవ అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న వ్యక్తి జి.వి.మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు అని కొనియాడారు. హైదరాబాద్ తర్వాత ఖమ్మంలో ఎన్నో పెద్ద పెద్ద షాపింగ్‌మాల్స్ వెలిశాయని, వాటిన్నిటితో పోటీ పడుతూ ఎక్కడా రాజీ పడకుండా సంపదతో సంబంధం లేకుండా సరసమైన ధరలకు నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ గత 70 సంవత్సరాలుగా వ్యాపారం చేస్తున్నారని కొనియాడారు. జి.వి.మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా ఈ వ్యాపారం చేస్తున్నామని, క్వాలిటీతో సరసమైన ధరలకు వస్త్రాలను అందించడంలో ఎక్కడా రాజీపడలేదని తెలిపారు. జి.వి.మాల్ సంస్థ ద్వారా పదివేల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు ఆంధ్ర, తెలంగాణ కలిపి 17 బ్రాంచ్‌లు ఓపెన్ చేశామని,ముందు ముందు కూడా ఇలాగే కష్టపడుతూ ప్రజలకు నాణ్యమైన సరసమైన ధరలకు దుస్తులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్ కమర్తపు మురళి, తుంబూరి దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా జెడ్పిలో నాన బియ్యం బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం కల్చరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:**
నగరంలో జిల్లా పరిషత్ కార్యాలయంలో 4వరోజు నానబియ్యం బతుకమ్మ వేడుకలను తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకగా ఘనంగా నిర్వహించారు. 4వరోజు శనివారం సాయంత్రం పూల పండుగ బతుకమ్మ వేడుకల్లో భాగంగా జెడ్పిలో పూలతో పేర్చిన బతుకమ్మలతో జెడ్పి సిఈవో దీక్షరైనా,డిప్యూటీ జెడ్పిసిఈవో నాగలక్ష్మి పెద్ద ఎత్తున మహిళలు, వివిధ శాఖలలోని మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొని గౌరమ్మ తల్లిని పూజించి ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

## విద్యుద్ఘాతంతో రైతు మృతి

### సబ్ స్టేషన్ ఎదుట బంధువుల ఆందోళన

**చింతకాని ప్రభాతవార్త**





విద్యుద్ఘాతంతో రైతు మృతి చెందిన మండల పరిధిలో లచ్చగూడెం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లచ్చగూడెం గ్రామానికి చెందిన గూని ప్రసాద్(57) అనే రైతు శనివారం ఉదయం తన వరి పొలం చూడాటానికి వెళ్ళాడు. గత మూడు రోజుల కిందట సంబవించిన గాలి దూమారంతో అకాల వర్షం వల్ల విద్యుత్ తీగలు తెగి తన వరి పొలంలో పడ్డాయి. తెగి పడి ఉన్న విద్యుత్ తీగలను ప్రసాద్ చూసుకోకపోవడంతో నప్రమాదవశాత్తు వాటికి తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు.దీంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే రైతు మృతి చెందాడని కుటుంబ సభ్యులు కొదుమూరు సమీపన ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలికి చేరుకుని రైతు కుటుంబానికి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చి ఆందోళణ విరమింపజేశారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపట్టినట్టు సీఐ సాగర్, ఎస్ఐ నాగుల్ మీరాలు తెలిపారు.

## పర్ణశాల దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలను నిర్వహించి కుంకుమార్చన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంచార్జ్ అనిల్‌కుమార్, ఆలయ అర్చకులు భార్గవాచార్యులు, నర్సింహాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.